Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 260 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 25 మంగళవారం 2025






## పీఎం కిసాన్ నిధులు విడుదల

**న్యూఢిల్లీ:** ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.

# మిర్చి రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

## కనీస ధర రూ. 11,781కు పెంపు

**అమరావతి:** ఏపీలో మర్చిధరలు పడిపోవడంతో రైతుల్ని ఆదుకోవడానికి కేంద్రాన్ని చంద్రబాబు రంగంలోకి దించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కనీస ధరను రూ. రూ. 11,781 గా నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్వింటా మిర్చికి ఈ ధర వర్తిస్తుంది. ధరలు భారీగా పడిపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకుంటున్నారు. ఇక నుంచి సాగు ఖర్చు.. అమ్మకపు వ్యయం మధ్య వ్యత్యాన్ని కేంద్రం చెల్లిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ ఫథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఏపీలో దాదాపు 4 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలుచెబుతున్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షలు పెట్టుబడి ఖర్చులవుతాయి. ఓ ఏడాది క్వింటాల్ గరిష్టంగా రూ.26 వేల వరకు వెళ్లడంతో రైతులు ఈసారి కూడా అధిక ధరలు వస్తాయన్న భావనతో భారీగా సాగు చేశారు. 2024 మార్చి తర్వాత ధర రూ.20వేల నుంచి సగానికి పడిపోవడంతో రైతులు మళ్లీ ధరలు పెరుగుతాయనే ఆశతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. అప్పటి నుంచి ధరలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో 30 లక్షల బస్తాలకు పైగా స్టోరేజీల్లోనే మిగిలిపోయింది. ఇప్పుడు పదిలక్షల బస్తాల కొత్త పంట కూడా వచ్చి చేరడంతో మొత్తంగా దాదాపు 40 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరీజీల్లోనే ఉన్నాయి. ఈ కారణంగా కూడా ధరలు తగ్గుతున్నాయి. మిర్చి రైతులకు మేలు చేసేందుకు వారి పంటలకు సరైన ధర ఇప్పించేందుకు చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రుల్ని కలిశారు. తర్వాత రామ్మోహన్ నాయుడు, పెమ్మసానిచంద్రశేఖర్ వంటి వారు కేంద్ర వ్యవసాయశాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. మద్దతు ధరను ప్రకటించేలా చేయగలిగారు. ఈ నిర్ణయంతో ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఎగుమతలపై కేంద్రం విధించిన కొన్ని ఆంక్షలను తొలిగిస్తే డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ దిశగా కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు.





## షెడ్యూల్ వచ్చేసింది

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు

మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

2వ



## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి

నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్:** కృష్ణా నదీ యాజ మాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కు నీటి వాటాలపై చర్చించేం దుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పా టు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరా బాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరు ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది.

# జగన్‌కు ఝలక్ ఇచ్చిన అసెంబ్లీ

గవర్నర్ ప్రసంగం సెషన్ డే కాదని ప్రకటన

తొలిరోజు అసెంబ్లీ సమావేశాలు లెక్కలోకి రావు

మరోమారు జగన్ అసెంబ్లీకి హాజరైతేనే లెక్క



**అమరావతి,:** అనర్హత వేటు నుంచి తప్పించుకు నేందుకుబడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝులక్ ఇచ్చారు. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు.

పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హాజరైన.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు.. సమావేశాలకు హజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభమైన కేవలం నిమిషాల వ్యవధిలోనే తాను అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

తనకు ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు.

# ప్రతిపక్షనేత హోదా కోసం అడిగాం


అయినా స్పందించని స్పీకర్

ప్రజా సమస్యలపై మాట్లాడటంలే హోదా కావాలి

వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అమరావతి:** మొదటి నుంచి అసెంబ్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరామని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తమ నేత ప్రజా సమస్యలపై మాట్లాడాలని అడిగామన్నారు. అందరూ సభ్యులలాగే అసెంబ్లీలో అవకాశం ఇస్తే తమ నేత వైఎస్ జగన్ కు కూడా కేవలం ఒకటి, రెండు నిమిషాల సమయం మాత్రమే ఇస్తారన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్ ను అడిగామని.. కోర్టును కూడా ఆశ్రయించామన్నారు. కానీ, వారు ఇంత వరకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం తమ అభ్యర్థనకు పాజిటివ్ స్పందిస్తుందనే నమ్మకం లేదన్నారు పెద్దిరెడ్డి.. అయితే, ప్రతిపక్ష హోదా వచ్చే వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి .. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. గవర్నర్ ప్రసంగం సమయంలోనే.. సభలో ఆందోళనకు దిగిన వైసీపీ సభ్యులు.. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన విషయం విదితమే..



## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

2వ

# రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు

## 3 రోజులపాటు వైన్స్ షాపులు, బార్లు బంద్



**హైదరాబాద్:** తెలంగాణలోని మందు బాబులకు షాకింగ్ న్యూస్. రేపట్నుంచీ మూడు రోజులు పాటు వైన్స్ షాపులు, బార్లు క్లోజ్ చేయనున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27న సాయంత్రం 4 గంటల వరకు లిక్కర్ షాపులు మూసివేయనున్నారు. మెదక్ %-% నిజామాబాద్ %-% ఆదిలాబాద్ %-% కరీంనగర్ లలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. నల్గొండ %-% ఖమ్మం %-% వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలు బంద్ అవుతాయి. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనుంది ఈసీ. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన చోట మద్యం షాపులు యథాతథంగా తెరుచుకుంటాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా కేవలం కొల్లూరు, ఆర్సీ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మూడు రోజులపాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయించినా, మద్యం సరఫరా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం షాపుల నిర్వాహకులను పోలీసులు హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి లొని కొన్ని పోలీస్ స్టేషన్లు సైతం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వస్తాయని తెలిసిందే.

## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

**హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఈ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్? రావు తరపు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పున పరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# షెడ్యూల్ వచ్చేసింది

**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ అలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్నుగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

## యువకుడి దారుణహత్య కేసు
## నిందితులకు కోర్టు యావజ్జీవశిక్ష

**అనంతపురం:** అనంతపురం జిల్లా నార్పలకు చెందిన మట్టి పవన్ కుమార్ హత్య కేసులో ఐదుగురికి జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, నార్పలకు చెందిన హతుడు మట్టి పవన్ కుమార్, మొదటి ముద్దాయి డిపో షాజిద్ మంచి స్నేహితులు. వారి మధ్య భేదాభిప్రాయాలు తారాస్థాయికి చేరడంతో మట్టి పవన్ కుమార్ తన తల్లిదండ్రులతో పాటు సంసారాన్ని నార్పల నుండి అనంతపురంకు మార్చారు. 12-4-2022 తేదీ మట్టి పవన్ కుమార్ అతని తండ్రి మట్టి శ్రీనివాసులు రేషన్ బియ్యం తెచ్చుకోవడం కోసం నార్పలకు వెళ్లారు. మధ్యాహ్నం తండ్రికి చెప్పకుండా మట్టి పవన్ కుమార్ నార్పల తహసీల్దార్ ఆఫీస్ వద్దకు పోయాడు. అక్కడ డిపో షాజిద్ తారసపడడంతో ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఆ క్రమంలో మట్టి పవన్ కుమార్ డిపో షాజిద్ పై కత్తితో దాడి చేయగా, అతని చేతికి గాయాలయ్యాయి. ఆ తర్వాత అదే రోజు రాత్రి డిపో షాజిద్ తన అనుచరులైన చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, మరియు తలారి అరుణ్ లను వెంటపెట్టుకొని మట్టి పవన్ కుమార్ కోసం వెతుకుతూ వుండగా, రాత్రి సుమారు 10-30 గంటల సమయంలో నార్పల గ్రామంలోని వడ్డే తిమ్మన్న తోట వద్ద మట్టి పవన్ కుమార్ వున్నాడన్న సమాచారం తెలుసుకున్నారు. వారందరూ తమ వెంట తెచ్చుకొన్న స్టీల్ రాడ్, కట్టెలతో అతి దారుణంగా కొడుతూ, కొట్టేటప్పుడు తలారి సుధాకర్, చిక్కేపల్లి నాగేంద్రను వీడియో తీయమని ఆదేశించాడు. ఈ వీడియో చూచి అందరూ మనమంటే భయపడాలి అని చెప్పగా నాగేంద్ర తన సెల్ నుండి మట్టి పవన్ కుమార్ ను చంపేటపుడు వీడియో తీసి, దానిని తలారి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అందులో సుధాకర్ అంటే ఒక బ్రాండ్ అంటూ రాడ్ తో ఇష్టానుసారంగా కొట్టే దృశ్యాలు వున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. పోలీసులు నాగేంద్ర మరియు తలారి సుధాకర్ సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఫారెన్సిక్ ల్యాబ్ కు పంపి, అందుకు సంబంధించిన బలమైన డిజిటల్ సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ప్రత్యక్ష సాక్షులు సాక్ష్యం చెప్పకపోయినప్పటికీ, సెల్ ఫోన్ లో నిక్షిప్తమైన సాక్ష్యంతో పాటు అధికారులు చెప్పిన సాక్ష్యం ఆధారంగా నేరం ఋజువు అయ్యింది. దీంతో ముద్దాయిలు డిపో షాజిద్, చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, తలారి అరుణ్ లకు జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. కేసులోని ముద్దాయిలు అందరూ 25 సంవత్సరాల లోపు యువకులు, ఒక్కరు మినహా అందరూ అవివాహితులు. ఈ కేసులో అప్పటి నార్పల ఎస్సై వెంకట ప్రసాద్ కేసు నమోదు చేయగా, అప్పటి ఇటుకలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఖ. విజయ భాస్కర్ గౌడ్, ఖ.అస్రార్ బాషా, సమగ్ర దర్యాప్తు జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను తీసుకు రావడంలో ఎఎస్ఐ మల్లి రెడ్డి, కానిస్టేబుళ్ళు రామమోహన్, షానవాజ్ తదితరులు బాగా సహకరించారు. వీరందరిని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ అభినందించారు. తన కొడుకును నిర్దాక్షణంగా చంపిన ఐదుగురికి శిక్ష పడిన అనంతరం తమకు న్యాయం జరిగిందంటూ మట్టి పవన్ తల్లిదండ్రులు మీడియాతో అన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా
## మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ,:అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రారంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదించారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్‌స్టాల్‌మెంట్ మహిళా లబ్దిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.

# 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

**ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి**

**'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

**నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక**

**పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా**



**నాగర్ కర్నూలు:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (SLBC Tunnel) లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో SLBC టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు.

శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. %యాదీజ% భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న %యాదీజ% టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్థచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిని తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం %యాదీజ% ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి. కాగా.. శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ టన్నెల్ తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఈ కెనాల్ పూర్తయితే నల్గొండ జిల్లాకు సాగు నీరు అందించవచ్చు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కెనాల్ ద్వారా మళ్లించి నల్గొండకు తాగునీరు అందించడం ద్వారా ఆ జిల్లాలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలనేది ఆలోచన. ఈ ప్రాజెక్టు ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2004లో 1925 కోట్ల అంచనాతో శ్రీకారం చుట్టగా 2007లో పనులు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. 516 గ్రామాలకు సురక్షిత మంచి నీరు లభిస్తుంది. వాస్తవానికి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కీలకమైంది 43.93 కిలోమీటర్ల సుదీర్ఘమైన టన్నెల్ మార్గం. ఇదే అత్యంత ముఖ్యమైంది. టన్నెల్ బోరింగ్ మిషన్ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నాయి. ఇప్పటి వరకూ శ్రీశైలం జలాశయం ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తి కాగా అటు నుంచి అంటే మన్నెవారి పల్లె నుంచి 20.43 కిలోమీటర్లు పూర్తయింది. మధ్యలో 9.55 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉంటుంది. మధ్యలో మిషన్ సాంకేతిక సమస్యలతో కొద్దికాలం ఆగిపోయింది. 2019లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇన్‌లెట్ టన్నెల్‌లో పెద్దఎత్తున నీళ్లు రావడంతో మరోసారి ఆగిపోయాయి. భౌగోళిక కారణలు, మెషిన్ చెడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తాజాగా ఈ పనులు మరోసారి ప్రారంభమయ్యాయి. చెడిపోయిన మిషన్ బేరింగులను అమెరికా నుంచి కొనుగోలు చేసి ప్రత్యేక నౌక ద్వారా ఇండియాకు రప్పించారు. చెన్నై పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా %యాదీజ% ప్రాంతానికి చేర్చాల్సి ఉంది. ఈ క్రమంలో రెండు వైపులా తవ్వకాలు పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా పైకప్పు కూలిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం అంచనా వ్యయం 4,637 కోట్లు కాగా ఇప్పటి వరకూ 2,689 కోట్ల పనులు పూర్తయ్యాయి. 2026 నాటికి పూర్తవుతుందని అంచనా ఉంది. భౌగోళిక, సాంకేతిక కారణాలతో ఈ ప్రాజెక్టు నిరంతరం ఆలస్యం అవుతూనే ఉంది.

# మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం**

**బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది. నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హోదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

**హైదరాబాద్:** రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

## నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు

**కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు**

**ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం**

**బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి**

**పోటీకి నిలపడనివారే ఎలా ప్రశ్నిస్తారు : సీఎం రేవంత్‌రెడ్డి**

**నిజామాబాద్:** ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. 'బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం


## యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷–స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని
కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో
అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్
అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

## ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి

### కలెక్టర్ రంజిత్ బాషా గారికి వినతిపత్రం అంద చేసిన ఆర్పీ ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



నందవరం ఫిబ్రవరి 24 సోమవారం మండలంలో ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ లు కలెక్టర్ రంజిత్ బాషా గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్న రెయిన్బో స్కూల్ కీ ప్రభుత్వం నుంచి ఫైర్, పొల్యూషన్, సౌండ్ అనుమతులు లేవని ముఖ్యంగా స్కూల్ బస్ కి ఫిట్నెస్ పర్మిట్ లేకుండానే బస్ ఏర్పాటు చేశారు. స్కూల్ యాజమాన్యం ఆటోలలో వ్యాన్లో అధిక మొత్తంలో విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చలగాటమాడుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దానికి అదనంగా బుక్స్,యూనిఫామ్ ఫీజ్, బస్ ఛార్జీలని వసూలు చేయడం దారుణమని స్కూల్ యొక్క వాహనాలను ఆర్టీవో గారు ఫైన్ లు వేసిన కూడా ఇప్పటికే అలాగే ఆటోలలో వ్యాన్లో విద్యార్థులను తరలిస్తు రెయిన్బో స్కూల్ యాజమాన్యం మాత్రమే మాకు ఏమి సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని వారన్నారుఆ స్థలంపెట్రోల్ బంక్ కోసంఏర్పాటు చేయడానికిపర్మిషన్లు తెచ్చుకోవడం జరిగిందికానీ పెట్రోల్ బంక్ కోసం తెచ్చుకున్నటువంటి పర్మిషన్ లో స్కూలు ఎలా పెడతారని వారు ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ రంజిత్ భాష గారు స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవో గారికి ఆదేశించారు.

## సూర్యప్రభవాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం

### పరవశించిన భక్త జనం ఫిబ్రవరి 25న రథోత్సవం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 24**



శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీనివాసుడు సూర్యప్రభ వాహనంపై శ్రీ మన్నారాయణుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆయురారోగ్యప్రాప్తి : సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు శ్రీ మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ అర్చకులు శ్రీ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ మునికుమార్, శ్రీ ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 25న రథోత్సవం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన మంగళవారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 5 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 8.40 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## హొలహర్వి చెరువుకు నీటిని మళ్లించి రైతులను రక్షించవలసిన అవసరం.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24 సోమవారం మేము హొలహర్వి గ్రామానికి చెందిన రైతులం. హొలహర్వి గ్రామంలో గల దేశాయి చెరువు కింద దాదాపు 100 ఎకరాల వరిమడి సాగు చేసుకున్నాము. అయితే, ప్రస్తుతం చెరువులో నీటి లభ్యత లేదు. ఈ ఏడాది మిరప రైతులు తెగుళ్ల కారణంగా తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం హొలహర్వి గ్రామంలోని రైతులు దేశాయి చెరువు నీటిపై ఆధారపడిన పంటలను సాగు చేస్తున్నారు. కానీ నీటి లభ్యత లేకపోవడం వల్ల పంట ఎండిపోవడానికి నడుస్తోంది. అందువల్ల, మిరప సాగు దాదాపు పూర్తయిన దృష్ట్యా నీటి అవసరం తక్కువగా ఉంది. రైతులపై కనికరించి హొలహర్వి చెరువు కింద సాగు చేస్తున్న పంటలను రక్షించేందుకు వెంటనే చెరువుకు నీటిని మళ్లించవలసిందిగా మీకు మనవి. ఇది జరిగకపోతే, ఇప్పటికే ఎకరాకు రూ. 30,000 నుండి రూ. 35,000 వరకు ఖర్చు చేసిన రైతులు అప్పుల భారం మోయాల్సి వస్తుంది. ఇది వారి భూములను అమ్ముకునే పరిస్థితికి దారి తీస్తుంది. కాబట్టి, సంబంధిత ఎల్ఐసి అధికారులు ఈ సమస్యపై దయచేసి తక్షణ చర్యలు తీసుకుని హొలహర్వి చెరువుకు నీటిని మళ్లించాలి. వినమ్ర అభ్యర్థనతో, గడ్డం నారాయణ రెడ్డిమాజీ ఎల్ఎల్‌సి డైరెక్టర్, హొలహర్వి



## అట్టహాసంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఐదవ వార్షిక మహోత్సవ కార్యక్రమం

పూజాధి, హోమ, కళ్యాణ కార్యక్రమాలతో పుసులూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభఎద్దుల పందాలతో యువతలో ఉత్సాహం నింపిన వార్షిక మహోత్సవంపుసులూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ చెన్నకేశవ స్వామి ఐదవ వార్షికోత్సవ కార్యక్రమం అట్టహాసంగా, ఘనంగా జరిగింది. హోమ కార్యక్రమం, చెన్నకేశవ స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరపడం జరిగిందని ఆలయ నిర్వహకులు తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో పలు పూజా కార్యక్రమలలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పుసులూరు గ్రామంలో ఎద్దుల పందాలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి తరపున కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి 20,116/-, భవనాసి హరిప్రసాద్ తరపున 15,116/-, చిలుకూరి రవి బాబు తరపున 10,116/- ప్రకటించడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసులూరు గ్రామ మాజీ సర్పంచ్ భవనాసి పుల్లయ్య, నెమలయ్య, అయ్యలూరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**

ఫిబ్రవరి 24వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన స్వామిఅమ్మ వార్లకు విశేషపూజలు శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకోనున్న రాష్ట్ర గౌరవనీయ గవర్నరు
సాయంకాలం లంపుష్పపల్లకీసేవ – గ్రామోత్సవంలోక కల్యాణం కోసం రుద్రహోమం, చండీహోమం, జపాలు, పారాయణలుగ్రామోత్సవంలో పలు సంప్రదాయ జానపద కళారూపాల ప్రదర్శన
ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద, పుష్కరిణి వేదిక వద్ద, శివదీక్షా శిబిరాల వేదిక వద్ద, గోశాల దగ్గరలోని యాంఫీథియేటర్ నందు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ.

## దామగట్ల గ్రామంలో ఫసల్ బీమా యోజన పంట కొత్త ప్రయోగాలపై పరివేక్షణ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 24:**

నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల లో ప్రధానమంత్రి పసల్ భీమా యోజన – పంటకోత ప్రయోగాలు మరియు పీ4 సర్వే పర్యవేక్షణ సోమవారం కే.రామాంజనేయులు , ఉప-గణాంక అధికారి, నంద్యాల నందికొట్కూర మండలం లో దామగట్ల గ్రామంలో పర్యటించి ప్రధానమంత్రి పసల్ భీమా యోజన క్రింద పప్పుశనగ పంటను పంటకోత ప్రయోగాలను పర్యవేక్షణ చేశారు. దామగట్ల గ్రామంలో యూనిట్ నెంబర్ 6 లో ప్లాటు నెంబర్ 3 సర్వే నెంబరు 137 లో రైతు మల్లా వహీద్ మియా మరియు ప్లాటు నెంబర్ 4 లో సర్వే నెంబరు 271 లో రైతు పి లక్ష్మిరెడ్డి వేసిన పప్పుశనగ పంట దిగుబడి లెక్కింపును 5%ఠ%5 మీటర్ల ప్లాటులలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ప్రయోగ ప్లాటు నెంబరు 3 లో 3.760 కేజీలు మరియు ప్లాటు నెంబరు 4 లో 2.920 కేజీలు దిగుబడి వచ్చినట్లు కే.రామాంజనేయులు , ఉప-గణాంక అధికారి తెలియజేశారు. అనంతరం దామగట్ల గ్రామ ంలో సచివాలయ సిబ్బంది చేస్తున్న పీ4 సర్వేను కొన్ని ఇళ్లను యాధృచ్చింగా పరిశీలించారు. పీ4 సర్వే ఉద్దేశం మరియు కొన్ని అంశాలపై సచివా లయ సిబ్బందికి కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంట, పంటల బీమా ఏజెంట్ మునావర్ భాషా, వీహెచ్ఏ మౌనిక, యం.పీ.ఈ.ఓ హేమా దేవి, వీఆర్ఓ మద్దిలేటి, వీఆర్ఏలు శ్రీనివాసులు , పుల్లయ్య లు మరియు రైతులు పాల్గొన్నారు.







## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 24.**

హైదరాబాద్ కు చెందిన భక్తుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు. ఈ మేరకు డిడిని టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందించారు. గతంలో టీటీడీలోని వివిధ పథకాలకు సదరు దాత శ్రీనివాసులు రెడ్డి రూ. 30 లక్షలను విరాళంగా అందజేశారు. ఈరోజు ఇచ్చిన రూ.10 లక్షలతో కలిపి మొత్తంగా శ్రీవారికి రూ. 40 లక్షలు అందించినట్లు అయింది. విరాళంగా అందించిన దాత శ్రీ శ్రీనివాసులు రెడ్డిని అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించారు.

## నీలి షికారి పేటలో నాటు సార స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు

### ఎక్సైంజ్ పోలీసులు నవోదయ 2.0 ర్యాలీ

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కర్నూల్ పి శ్రీదేవి మరియు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం నందికొట్కూరు పట్టణం నందలి నీలి షికారి కాలనీ లో నాటు సారా స్థావరాలపై దాడులు చేసి 150 లీటర్లు బెల్లం పూట ధ్వంసం చేయడం అయినది అదేవిధంగా నవోదయం 2.%ా% ర్యాలీని నిర్వహించి నాటు సారా నిర్మూలన గురించి నీలి షికారులకు వివరించి తెలియజేయడమైనది ఈ దాడులలో ఎస్సై ఎస్ ఎం డి జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ కుమారి పద్మనాభం కానిస్టేబుల్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.





## విభిన్న ప్రతిభావంతునికి బ్యాటరీ కం ఎలక్ట్రికల్ వీల్ చైర్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి24:**

విభిన్న ప్రతిభావంతునికి బ్యాటరీ కం ఎలక్ట్రికల్ వీల్ చైర్ ను పంపిణీ చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్.నేటి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టరేట్ నందు వలమల వెంకటేశ్వర్, కొండల్లో ఆధవరం గ్రామం, కెవిబి పురం మండలం, సత్యవేడు నియోజకవర్గ వాస్తవ్యుడైన విభిన్న ప్రతిభావంతునికి అధునాతన వీల్ చైర్ ను కలెక్టర్ అందచేశారు. తాను విభిన్న ప్రతిభావంతుడని తనకు వీల్ చైర్ సాయం చేయమని గౌరవ ముఖ్యమంత్రిని వారి పర్యటనలో కోరిన నేపథ్యంలో సీఎం గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ వారి ద్వారా చెన్నై నుండి సుమారు 60 వేల రూపాయల విలువ గల అత్యాధునిక బ్యాటరీ కం వీల్ చైర్ ను తెప్పించి నేడు సదరు విభిన్న ప్రతిభావంతునికి అందచేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదరు వ్యక్తి తన అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, జిల్లా కలెక్టర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

## ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12



లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.

> రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్ఆర్ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హోం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

## సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

> అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

## ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

> ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

## బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం, 600 మంది అరెస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ నడుస్తున్నారు. యూకేలో నివసిస్తున్న 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 3 వేల మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్రమ వలసలపై తీవ్ర కఠినంగా ఉంటామని యూకే ప్రధాని తేల్చి చెప్పారు. యూకే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటివరకు బ్రిటన్‌లో ఉన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

బ్రిటన్‌లో ఉంటున్న అక్రమ వలసదారులపై.. అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గతేడాది జులైలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి నుంచే బ్రిటన్‌లో అక్రమ వలసలను లేబర్ పార్టీ అడ్డుకుంటూనే ఉంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు మొత్తం 3 వేల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు అక్కడి అధికారులు గణాంకాలు విడుదల చేస్తున్నారు. ఇందులో ఒక్క జనవరిలోనే ఏకంగా 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు బ్రిటన్ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.





ఇక యూకేలో అక్రమ వలసలపై తాజాగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని.. బ్రిటన్‌లో ఇక అక్రమ వలసలకు ముగింపు పలకనున్నట్లు తాజాగా ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. యూకేలో అక్రమ వలసలు పెరిగాయని పేర్కొన్న కీర్ స్టార్మర్.. చాలా మంది అక్రమంగా బ్రిటన్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వలసలను తాము ప్రోత్సహించమని తేల్చి చెప్పిన యూకే పీఎం.. త్వరలోనే వాటిని ముగిస్తామని స్పష్టం చేశారు. గతేడాది బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన ఈ లేబర్ పార్టీ.. ప్రధానంగా సరిహద్దు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఈ ఏడాది జనవరిలో యూకే ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బ్రిటన్ వ్యాప్తంగా వందల మంది అక్రమ కార్మికులను అరెస్ట్ చేశారని యూకే హోం శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరంతా అక్రమంగా బ్రిటన్‌లోకి అడుగుపెట్టినట్లు గుర్తించారు. బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ సెంటర్లు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు బ్రిటన్ అధికారులు గుర్తించారు. దాదాపు 828 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు మొత్తంగా.. 609 మందిని అరెస్ట్ చేసినట్లు యూకే హోంశాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు దాదాపు 3వేల మందికిపైగా అక్రమ వర్కర్లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నాయి.

అయితే వివిధ దేశాల నుంచి కొంత మందికి ఉద్యోగాల ఆశ చూపించి.. వారిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ఎంతో ప్రమాదకరమైన మార్గాల్లో బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు చెబుతున్నారు. అందులో కొందరు ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదుకుంటూ యూకేలోకి వచ్చినట్లు తాము చేసిన తనిఖీల్లో బయటపడినట్లు చెప్పారు.

అయితే ఈ అక్రమ వలసదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించే విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని బ్రిటన్ అధికారులు తెలిపారు. మరోవైపు.. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఇక.. ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా.. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్నవారిని గుర్తించి మరీ.. వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నారు.

## హైకోర్టు కేసులు వాయిదా పడేలా చేస్తున్న కుంభమేళా..

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలు మూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది భక్తులు హాజరు అవుతున్నారు. రోజూ కోటి మంది వరకు వస్తూ.. పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. గత వారం రోజులుగా భక్తుల తాకిడి ఎక్కువ కాగా.. ఆ ఎఫెక్ట్ హైకోర్టుపై పడింది. ముఖ్యంగా అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13వ తేదీన ప్రారంభం కాగా.. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వెళ్తున్నారు. విదేశాల నుంచి సైతం ప్రముఖులు వస్తూ.. త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. ముఖ్యంగా వారం రోజుల నుంచి అయితే





పెండింగ్‌లో పడేలా చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పోటెత్తుతుం డగా.. రోడ్లన్నీ స్తంభించిపో యాయి. దాదాపు 60 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. భక్తులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. కేవలం కుంభమేళాకు వెళ్లే వాళ్లే కాకుండా సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా 200 నుంచి 300 కిలో మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోయాయి. 50 కిలో మీటర్లు ప్రయాణించేందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. 45 రోజుల పాటు సాగే ఈ మహా కుంభమేళా జనవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. అప్పటి వరకు ప్రజలకు ట్రాపిక్ సమస్యలు తప్పేలా లేవు.

అయితే ఈ ట్రాఫిక్ సమస్యల వల్లే ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో కేసులన్నీ గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో పడుతున్నాయి. రద్దీ వల్ల పిటిషన్ దారులు, లాయర్లు సమయానికి కోర్టుకు హాజరు కాలేకపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆ కేసులను వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు ఆల్ట్ న్యూస్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెకర్ మొహమ్మద్ జుబేర్ ఓ పిటిషన్ వేశారు. ఘజియాబాద్ దస్నా దేవి ఆలయం కేసులో నమోదు అయిన క్రిమనల్ కేసును కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు అలహాబాద్ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ కుంభమేళా ట్రాఫిక్ కారణంగా పిటిషనర్లు కోర్టుకు హాజరు కాలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక జస్టిస్ సిద్ధార్థ్ వర్మ, జస్టిస్ యోగేంద్ర కుమార్ శ్రీవాత్సవ్ కేసును వాయిదా వేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల వల్ల ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కారణం వల్లే ఇరు పార్టీలకు చెందిన వాళ్లు హాజరు కాలేకపోయారని స్పష్టం చేశారు. దీని కారణంగానే జుబేర్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు అరెస్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కేజ్రీవాల్ ఓటమికి ప్రధాన కారణం ఏంటి అనేది ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లినప్పుడే ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత సీఎం పదవి నుంచి తప్పుకోవడమే ఆయన చేసిన అతి పెద్ద తప్పిదం అని తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామానే.. ఆప్‌కు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జన్ సురాజ్ పార్టీ అధినేత, పోల్ స్ట్రాటజిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలు చెప్పారు. అదే సమయంలో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించారు. గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసిందని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం ఆయన చేసిన అతి పెద్ద తప్పు అని వెల్లడించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా.. ప్రభుత్వ వ్యతిరేకతనే అని చెప్పారు. ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సిందని చెప్పారు. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం.. ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే అయ్యిందని వెల్లడించారు.

అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందని.. దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం కష్టమేనని చెప్పారు. ఇక చాలా కష్టపడితే కానీ.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.

### కోతి చేసిన పనికి శ్రీలంక వ్యాప్తంగా కరెంట్ కట్!

కోతుల గురించి అవి చేసే రచ్చ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఊరికే వెళ్తున్న వారిపై విరుచుకు పడుతూ.. రచ్చ చేసే కోతులను చూస్తే ధైర్యంగా ఉండే వాళ్లకంటే భయపడే వాళ్లే ఎక్కువ. అదే ఒకటీ, రెండు కోతులు మాత్రమే ఉంటే పెద్దగా భయపడకుండా ఏ రాయో, కట్టెనో తీసుకుని వెళ్లగొడుతుంటారు. అవి కూడా జనాలు ఎక్కువ ఉంటే జంకుతుంటాయి. కానీ తాజాగా ఓ కోతి మాత్రం దేశ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెట్టింది. అది చేసిన ఓ పని వల్ల శ్రీలంక దేశ వ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. శ్రీలంకలో ఫిబ్రవరి 9వ తేదీ రోజు అంటే ఆదివారం.. దేశవ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. ఒక్కసారిగా దేశం మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో.. ప్రజలు అంతా తీవ్ర సమస్యలు ఎదుర్కున్నారు. ఆసుపత్రులు, కార్యాలయాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా అత్యవసరం అనుకున్న వాళ్లంతా జనరేటర్లనపైనే ఆధార పడాల్సి వచ్చింది. ఉదయం 11 గంటలకు కరెంట్ పోగా.. రాత్రయినా రాలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. సదరు ఆఫీసర్లకు ప్రజలు ఫోన్ల మీద ఫోన్లు చేశారు. అలాగే అనేక మంది సోషల్ మీడియా వేదికగా కరెంటు లేదంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు.

ఉత్తేజిత దినపత్రిక





# సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



# విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.



ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

# భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.



ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.

# భారత సంతతి రేడియో జాకీపై హత్యాయత్నం..

ముగ్గురు ఖలిస్థానీలను దోషులుగా తేల్చిన కోర్టు దాదాపు మూడేళ్ల కిందట న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో భారత సంతతికి చెందిన రేడియ జాకీపై ఖలీస్థానీ వేర్పాటువాదులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తమ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్నాడనే అక్కసుతో ఆయనను టార్గెట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన రెండు నెలల పాటు ఆస్పత్రులో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఏకంగా 350 కుట్లు పడ్డాయంటే ఎంతలా ఒంటికి గాయాలయ్యాయో అర్థం చేసుకోవచ్చు. తాజాగా, ఈ కేసులో న్యూజిలాండ్ కోర్టు ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది.

భారత సంతతికి చెందిన రేడియో జాకీపై హత్యయత్నం కేసులో ముగ్గురు ఖలీస్థానీ తీవ్రవాదులను న్యూజిలాండ్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఖలిస్థానీ భావజాలానికి వ్యతిరేకంగా గళం విప్పిన ఆక్లాండ్ రేడియో హోస్ట్ హర్నెక్ సింగ్‌పై హత్యకు ఈ ముగ్గురూ కుట్రలు చేసినట్టు పేర్కొంది. 27 ఏళ్ల సర్వజీత్ సిద్ధూ, 44 ఏళ్ల సుఖ్‌ప్రీత్ సింగ్, అక్లాండ్‌కు మరో వ్యక్తి.. హర్నేక్‌పై దాడికి పాల్పడ్డారు. వేర్పాటువాద ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని తట్టుకోలేకపోయిన ఖలీస్థానీలు.. అతడ్ని హత్య చేయడానికి పూనుకున్నారు. దీంతో 2020 డిసెంబరు 23న ఇంటి వద్దే అతడిపై కత్తులతో దాడిచేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి మార్క్ వూల్‌ఫోర్డ్.. సమాజ రక్షణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా



బలమైన నిరోధం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంటి బయటే హర్నెక్ సింగ్‌పై మెరుపుదాడి చేసిన తీవ్రవాదుల బృందం.. 40 కంటే ఎక్కువ కత్తిపోట్లు పొడించింది. దాదాపు మృత్యు ముఖంలోకి వెళ్లిన అతడు కోలుకోవడానికి 350 కంటే ఎక్కువ కుట్లు, అనేక శస్త్రచికిత్సలు చేశారు.

'ఈ దాడి వెనుక మతోన్మాదం ఉంది. ... ఈ సందర్భంలో శిక్షకు భిన్నమైన విధానం అవసరం. మరింత హింస నుంచి సమాజాన్ని రక్షించడంపై దృష్టి పెట్టాలి ఇతరులను నిరోధించే బలమైన సందేశాన్ని పంపడం చాలా అవసరం' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

మూడు కార్లతో వెంబడించిన దుండగులు.. ఇంటి దగ్గర కారు దిగుతుండగా ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తీవ్ర గాయాలైన అతడు వారి నుంచి తప్పించుకుని కారులోకి వెళ్లి లాక్ చేసి, హారన్ మోగించాడు. ఆ శబ్దానికి ఇరుగుపొరుగు వారు బయటకు రావడంతో నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు.

అంతకు ముందు అవతార్ సింగ్ అనే మాజీ బాడీ బిల్డర్ కోర్టులో మాట్లాడుతూ.. అక్లాండ్‌కు చెందిన నిందితుడితో తనకు స్నేహం ఏర్పడిందని, అయితే, అతడికి మాఫియాతో సంబంధాలున్నట్టు తెలిసి 2018 నుంచి దూరం పెట్టినట్టు తెలిపాడు. హర్నెక్‌ను చంపాలని తనను అడిగితే తిరస్కరించానని అవతార్ ఫ్రెండ్ బల్జిందర్ కూడా కోర్టులో వెల్లడించాడు. డిసెంబరు 23న జస్పాల్ సింగ్ తనకు ఫోన్ చేసి.. పని పూర్తయిందని, ఇకపై రేడియోలో అతడి గొంతు వినబడదని చెప్పాడని వివరించాడు.

సిక్కు మతానికి సంబంధించిన తన అభిప్రాయాలు ఉదారవాదంతో కూడుకుని ఉంటాయని, అయితే తనపై హత్యాయత్నం చేసివారు సంప్రదాయవాద వైపు ఉన్నారని హర్నేక్ పేర్కొన్నారు. హత్యాయత్నం నేరానికి సంబంధించి సాక్ష్యాలు, ఆధారాలు బలంగా ఉండటంతో ముగ్గుర్నీ న్యాయమూర్తి దోషులుగా నిర్ధారించారు. వీరికి వచ్చే ఏడాది శిక్షలను ఖరారుచేయనున్నారు.

# తుపాకీ గురిపెట్టి తాళి కట్టించారు!

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడు.. టీచర్ కొలువులో చేరాడు. దీంతో అతడ్ని తన అల్లుడిగా చేసుకోవాలని భావించిన ఓ వ్యక్తి.. తన కుమార్తెను పెళ్లి చేసుకోవాలని కోరాడు. కానీ, అందుకు ఆ యువకుడు నిరాకరించాడు. దీంతో ఎలాగైనా తన కూతుర్నే అతడు పెళ్లి చేసుకోవాలని, మరొకరితో అతడికి పెళ్లి జరగకూడదని భావించాడు. కొందర్ని అతడు విధులు నిర్వహిస్తోన్న స్కూల్‌కు పంపి.. ఎత్తుకొచ్చి బలవంతంగా పెళ్లి చేయించిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడ్ని కిడ్నాప్ చేసి.. అతడికి తుపాకి గురిపెట్టి ఓ యువతి మెడలో బలవంతంగా తాళి కట్టించారు. విస్తుగొలిపే ఈ ఘటన బిహార్‌లోని వైశాలి జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వైశాలి జిల్లా మహేయ మల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు గౌతమ్ కుమార్.. ఇటీవలే బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అర్హత సాధించాడు. అతడికి రేపురాలోని ఉత్క్రమిత్ మధ్య విద్యాలయ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. ఇటీవలే అతడు విధుల్లో చేరాడు. అయితే, బుధవారం మధ్యాహ్నం కారులో వచ్చిన కొందరు వ్యక్తులు.. స్కూల్ నుంచి గౌతమ్‌ను బలవంతంగా తీసుకెళ్లిపోయారు. ఈ విషయం గౌతమ్ కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు తొలుత పట్టించుకోకపోవడంతో అతడి కుటుంబసభ్యులు అదే రోజు రాత్రి రోడ్డుపై నిరసనకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై.. గౌతమ్ ఆచూకీ కోసం గాలించారు. గురువారం ఉదయం అతడు ఎక్కడున్నదీ గుర్తించారు. గౌతమ్‌ను రాజేశ్ రాయ్ అనే వ్యక్తి అపహరించి.. తన కుమార్తెతో బలవంతంగా పెళ్లిచేసినట్టు తేలింది. గతంలో తన కుమార్తె చాందినీని పెళ్లి చేసుకోవాల్సిందిగా తన కుమారుడ్ని కోరాడని, అందుకు తిరస్కరించడంతో భౌతికదాడికి కూడా పాల్పడినట్టు బాధిత కుటుంబం ఆరోపించింది. తుపాకీ ఎక్కుపెట్టి తనతో బలవంగా తాళి కట్టించారని గౌతమ్ వాపోయాడు. నిందితులపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తనకు ఈ పెళ్లి అసలు ఇష్టం లేదని చెప్పాడు. ఇటీవల పట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. ఆర్మీ ఉద్యోగికి లఖీసరాయ్ అమ్మాయితో చేసిన 'బలవంతపు పెళ్లి'ని రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశాడు. 'న్యాయమూర్తి ఎదుట ఉపాధ్యాయుడు వాంగ్మూలాన్ని రికార్డ్ చేస్తాం.. మేము అమ్మాయి బంధువులతో కూడా మాట్లాడుతున్నాం' అని పటేపూర్ పోలీస్ స్టేషన్ అదనపు ఇంఛార్జ్ హసన్ చెప్పారు.

ప్రతిష్ఠాత్మక నాప్ కాన్- 2023 25వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ నోవోటెల్ హొటల్‌లో నవంబరు 30 ప్రారంభమైంది. ఇండియన్ ఛెస్ట్ సొసైటీ, నేషనల్ కాలేజీ ఆఫ్ ఛెస్ట్ ఫిజీషియన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల సదస్సును ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, శ్వాసకు, ఆరోగ్యానికి సంబంధించిన సుదర్శన క్రియా యోగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ప్రారంభించారు. 'ఊపిరితిత్తుల పునరుజ్జీవం ద్వారా కొత్త జీవితం' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో సదస్సు కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఆర్. విజయకుమార్, పద్మశ్రీ డాక్టర్ ఫారుఖీ, పద్మశ్రీ డాక్టర్ కిషన్, ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణ్ దీప్ గులేరియా, డాక్టర్ దీపక్ తల్వారా, డాక్టర్ గౌతమ్ భగత్, డాక్టర్ ఎస్. ఎన్ రావు మొదలైన ప్రముఖ జాతీయ శ్వాసకోశ వైద్య నిపుణులు పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్యులు మానవాళికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సాధారణంగా మనం అంతగా పట్టించుకోని శ్వాస, అనేక లయలలో మన భావావేశాలతో సంబంధం కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్వాసకు గల ప్రాధాన్యత శ్వాసకోశ వైద్యులకు తెలుసని, కేవలం వ్యాధులను నయం చేయడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించే విషయంలో వారు కీలకపాత్ర పోషించాల్సి ఉందని గురుదేవ్ అభిప్రాయపడ్డారు. మన ఆలోచనలు, భావాలను మనం శ్వాసించే విధానం ఎలా ప్రభావితం చేయగలదో వివరిస్తూ... భారతీయ యోగ సాధకులు పాటించి, వివరించిన శ్వాస

# హెచ్‌ఐసీసీ ప్రారంభం




ప్రక్రియలపై అధ్యయనాలు చేయాలని, సామాన్య ప్రజలు మరింత బాగా శ్వాస తీసుకునేందుకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా నిపుణులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. మనం ధ్యానం చేసేటప్పుడు మన శ్వాస ఏవిధంగా మెత్తనై, దీర్ఘంగా మారుతుందో వివరించారు. 'మన రెండు నాసికా రంధ్రాల ద్వారా పీల్చుకునే గాలి ఒకే విధంగా ఉండదు' అని సూచిస్తూ ఆయన, కుడి నాసిక మన జీవక్రియకు, ఎడమ నాసిక ధ్యానానికి సంబంధించి ఉంటుందని అన్నారు. శరీరంలోని వివిధ భాగాలలో వివిధ అనుభూతులు స్థిరపడతాయని, వాటిని నియంత్రించి, చెడు భావావేశాలను తొలగించి, మంచి అనుభూతులను పెంపొందించేందుకు శ్వాస మనకు సహాయపడుతుందని శ్రీశ్రీ రవిశంకర్ వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ నృత్యరూపకం పేరిణి నాట్యం, పేరిణి లాస్యం ఆహుతులను అలరించాయి. కార్యక్రమానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కామినేని ఆసుపత్రి శ్వాసకోశ విభాగాధిపతి డాక్టర్ శుభకర్ కంది మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్య నిపుణులను, అధ్యయన కర్తలను ఒకదగ్గరకు చేర్చేందుకు ఈ నాప్ కాన్ 2023 వేదిక ఉపయోగపడిందని తెలిపారు. 'శ్వాసకోశ విజ్ఞానంలోని సరికొత్త విషయాలను పంచుకుని, సమన్వయం ద్వారా ప్రగతి సాధించేందుకు ఉద్దేశించిన ఈ సదస్సుకు 65 దేశాల నుంచి 3000కుపైగా వైద్యులు, పరిశోధకులు హాజరయ్యారు. 108 శాస్త్ర విజ్ఞాన చర్చలు ఇక్కడ జరగనున్నాయి' అని ఆయన తెలిపారు.

# యూకేలో అదృశ్యమైన భారత విద్యార్థి కథ విషాదాంతం




విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి.. మంచి ఉద్యోగం సాధించాలని కలలుగన్న ఓ రైతు కుటుంబానికి చెందిన యువకుడు తన కల నెరవేర కుండానే ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. గత నెల యూకేలో మిస్సైన భారత యువకుడు.. లండన్‌లోని థేమ్స్ నదిలో శవంగా కనిపించాడు. దీంతో తమ కుమారుడు ప్రయోజకుడైతే చూసి సంతోషపడాల్సిన తల్లిదండ్రులు తీవ్ర శోకంలో మునిగిపోయాయి. దేశం కాని దేశంలో అతడు చనిపోవడం వారికి గుండెకోత మిగిల్చింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్యకు వెళ్లి.. గత నెలలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి కథ విషాదాంతమైంది. 23 ఏళ్ల మిత్ కుమార్ పటేల్ లండన్‌లోని థేమ్స్ నదిలో శవమై తేలాడు. మిత్ మృతదేహాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌కు చెందిన మిత్ కుమార్ పటేల్ ఉన్నత చదువుల కోసం సెప్టెంబరులో బ్రిటన్‌కు వెళ్లాడు. నవంబర్ 20 నుంచి షెఫీల్డ్ హాలమ్ యూనివర్సిటీలో చేరాల్సి ఉండగా.. అమెజాన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా సంపాదించాడు. ఈ క్రమంలో నవంబరు 17న వాకింగ్ కోసం వెళ్లిన మిత్.. ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అతడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 21న తూర్పు లండన్ కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలోని థేమ్స్ నదిలో అతడి మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. కానీ, ఈ మృతి అనుమానా స్పదంగా లేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో మిత్‌కుమార్ బందువులు ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణ ప్రారంభించారు. మిత్ బంధువు పార్థ్ పటేల్ గతవారం గో ఫండ్‌లో విరాళాల సేకరణ ప్రారంభించగా.. ఇప్పటి వరకూ 4,500 పౌండ్లకుపైగా సమకూరాయి. గ్రామీణ ప్రాంతంలో నివసించే ఓ రైతు కుటుంబానికి చెందిన మిత్ ఉన్నత చదువుల కోసం యూకే వచ్చి నవంబరు 17న అదృశ్యమయ్యాడు.. నవంబరు 21 అతడు లండన్ కానరీ సమీపంలో శవమై కనిపించా డు.. ఇది మాకు చాలా బాధాకరం.. కాబట్టి, మేము ఆ కుటుంబానికి సహాయం చేయడానికి నిధుల సేకరణ చేయాలని నిర్ణయించుకున్నాం.. అతడి మృతదేహాన్ని కూడా భారతదేశానికి పంపాం' అని పార్థ్ అన్నారు. సేకరించిన నిధులను భారతదేశంలోని విద్యార్థి కుటుంబానికి సురక్షితంగా బదిలీ చేస్తామని చెప్పారు.

# బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు...



క్యాన్సర్ అనే మాట వినగానే చాలా మంది భయపడతారు. ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ రోజురోజుకి ఈ సమస్య పెరుగుతోంది. బ్లడ్ క్యాన్సర్ అత్యంత సాధారణ రకం క్యాన్సర. బ్లడ్ క్యాన్సర్ అనేది రక్తకణాలు, ఎముక మజ్జలని ప్రభావితం చేసే క్యాన్సర్. ఇది తెల్ల రక్తకణాల అసాధారణ ఉత్పత్తి వల్ల వస్తుంది. పూర్తి వివరాలు తెలుసుకుందాం.

లుకేమియా అంటే.. అసాధారణ తెల్ల రక్త కణాలు నియంత్రణ లేకుండా విభజించబడి, చివరికి సాధారణ తెల్ల రక్త కణాలని భర్తీ చేస్తాయి. లుకేమియా సమస్య దాని ప్రధాన లక్షణాలు, చికిత్స గురించి హైదరాబాద్ యశోద హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ %డ% హెమటో ఆంకాలజిస్ట్ డా. నిఖిల్ ఎస్ ఘద్యల్ పాటిల్ పూర్తి విషయాలు చెబుతున్నారు.

లుకేమియా రకాలు.. లుకేమియాలో చాలా రకాలు ఉన్నాయి. వీటిలో స్థిరమైన, దీర్ఘకాలిక రకాలైన లుకేమియా, లింఫోమా, మైలోమా, మైలోడిస్ప్లస్టిక్ సింగ్రోమ్, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్(క్రానిక్ మైలోయిడ్ లుకేమియా)లు ఉన్నాయి. అక్యూట్ అంటే స్పీడ్‌గా స్ప్రెడ్ అవుతున్న క్యాన్సర్. క్రానిక్ అంటే నెమ్మదిగా పెరిగే క్యాన్సర్. ఏ వయసు వారినైనా లుకేమియా ప్రభావితం చేసినప్పటికీ, తీవ్రమైన లింఫోసైటిక్ లుకేమియా వంటి కొన్ని రకాల లుకేమియా పిల్లలని ఎక్కువగా ఎఫెక్ట్ చేస్తుంది.



లక్షణాలు.. ఈ వ్యాధి లక్షణాలు అనేవి లుకేమియా రకాన్ని బట్టి ఉంటుంది. తీవ్రమైన రక్త క్యాన్సర్స్ సాధారణ లక్షణాలు అలసట, తిరిగి వచ్చే అంటువ్యాధులు, జ్వరం, రాషెస్, చిగుళ్ళ గాయాల నుండి రక్తస్రావం, రక్తహీనత, గడ్డలు, వాపు(లింఫోమాలో కనిపిస్తాయి), ఎముక నొప్పి (మైలోమాలో కనిపిస్తుంది) వీటితో బరువు తగ్గడం వంటివి కూడా ఉంటాయి. దీర్ఘకాలిక లుకేమియా మొదట్లో ఎలాంటి లక్షణాలను చూపించకపోవచ్చు. అయితే, వ్యాధి ముదిరే కొద్దీ లక్షణాలు కునిపిస్తాయి.





కారణాలు.. లుకేమియా అనేది కుటుంబ చరిత్ర, ధూమపానం, క్యాన్సర్ నిరోధక మందులు వాడడం, క్యాన్సర్ ట్రీట్‌మెంట్ రేడియేషన్ వంటి కారకాలు ఓ వ్యక్తికి రక్త క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. అలాగే, ఎప్స్టీన్ బార్ వైరస్ వంటి కొన్ని వైరస్‌లు లింఫోమా వంటి లుకేమియా ప్రమాదాన్ని పెంచుతాయి.

వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు.. ముందుగా డాక్టర్ శారీరక పరీక్ష, పూర్తి రక్త గణన, ఎముక మజ్జ పరీక్ష వంటి పరీక్షలు చేస్తారు. వీటితో ఫ్లో సైటోమెట్రీ, బయాప్సీ, సీటి స్కాన్, వంటి కొన్ని ప్రత్యేక పరీక్షల ద్వారా లుకేమియాని నిర్ధారిస్తారు.

ట్రీట్‌మెంట్..

లుకేమియా ట్రీట్‌మెంట్ వ్యాధి రకం రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. అక్యూట్ మైలోయిడ్ లుకేమియా, అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా వంటి కొన్ని లుకేమియాలకు సాధారణంగా కీమోథెరపీతో ట్రీట్‌మెంట్ ఉంటుంది. దీర్ఘకాలిక లింఫోసైటిక్ లుకేమియా, లింఫోమా వంటి లుకేమియాలు, లక్షణం లేనివి అయితే స్టేజెస్ ప్రకారం మందులతో ట్రీట్‌మెంట్ చేస్తారు. మైలోయిడ్ లుకేమియా సాధారణంగా ఇమాటినిబ్ వంటి మెడిసిన్‌తో ట్రీట్‌మెంట్ ఉంటుంది. ఈ ట్రీట్‌మెంట్‌లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. పేషెంట్స్ నోటి ద్వారా తీసుకునే మెడిసిన్స్‌తో దశాబ్దాల పాటు తీసుకోగలరు. కొన్ని అత్యాధునిక లుకేమియాలకు ఎముక మజ్జ మార్పిడి, కార్ట్‌జెల్ థెరపీ వంటి కొత్త ట్రీట్‌మెంట్స్ ఉంటాయి.

# ఇంట్లోనే తయారు చేయండి..







చాలా మందికి ముఖంపై మొటిమలు, చ్చలు, పిగ్మంటేషన్, అన్‌ఈవెన్ స్కిన్ వంటి సమస్యలు ఉంటాయి. ఇవన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ఒకటి విటమిన్ సి సీరమ్ రాయడం. అయితే, దీనిని చాలా మంది కొంటుంటారు. ఇవి చాలా ఎక్స్‌పెన్సీవ్. అలా కాకుండా ఈ సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.


కావాల్సిన పదార్థాలు.. విటమిన్ సి క్యాప్సూల్ -4, తేనె -ఓ చెంచా, గ్లిజరిన్ - ఓ చెంచా, అలోవెరా జెల్ - ఓ చెంచా.

తయారీ విధానం.. విటమిన్ సి ట్యాబ్లెట్స్ మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. వాటిని తీసుకుని మెత్తగా చేయాలి. ఓ గిన్నె తీసుకుని అందులో విటమిన్ సి ట్యాబ్లెట్స్ పొడి, తేనె, గ్లిజరిన్, అలొవేరా జెల్ వేసి బాగా కలపాలి. అంతే సీరమ్ రెడీ.

బెనిఫిట్స్.. విటమిన్ సీ సీరమ్ అనేది స్కిన్ రొటీన్‌లో చాలా మంచిది. దీనిని రాయడం వల్ల నెమ్మదిగా చర్మంలోకి చర్మంలోకి చొచ్చుకుపోయి మొటిమలు, మచ్చలు, పిగ్మంటేషన్‌ని దూరం చేస్తుంది. దీనిని మాస్క్, ఫేస్ ప్యాక్‌ల్లో వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది. ముందుగా ముఖాన్ని క్లీన్ చేశాక ఏదైనా టోనర్‌ని కొద్దిగా రాయండి. ఆ తర్వాత విటమిన్ సి సీరమ్ అప్లై రెండు నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. పగటి పూట సీరమ్‌ని అప్లై చేసి మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ లోషన్ రాయండి. ఎందుకంటే బయటికి వెళ్ళినప్పుడు ఎండవల్ల రేడియేషన్ రాకుండా. మీరు రాత్రి పూట సీరమ్ అప్లై చేయాలనుకుంటే ముందుగా ముఖాన్ని క్లీన్ చేసి సీరమ్ రాయండి. తర్వాత మాయిశ్చరైజర్ రాయండి. ఈ సీరమ్‌లో గ్లిజరిన్, తేనె ఉంటుంది. కాబట్టి కాస్తా జిగటగా అనిపిస్తుంది. కానీ, కచ్చితంగా మంచి రిజల్ట్స్ ఉంటాయి.

సైడ్ ఎఫెక్ట్స్.. ఈ సీరమ్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా అని అనుకుంటారు. చాలా వరకూ దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ముందుగా ప్యాచ్ టెస్ట్ చేయండి. దీనిని మీరు ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి. తయారు చేసిన సీరమ్‌ని 15 రోజులు వాడుకోవచ్చు.

# మనం తినే ఈ ఫుడ్స్ పెంపుడు జంతువులకి



చాలా మంది ఇంట్లో పెంపుడు జంతువులని పెంచుతారు. ఆ జంతువులకి ఫుడ్స్ పెట్టే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వాటికి ఎలాంట్నిహార పదార్థాలు తీసుకోవాలో, వీటికి ఎలాంటి ఫుడ్స్ పెట్టొచ్చో ఇప్పుడు చూద్దాం. చాలా మంది ఇళ్ళల్లో పెంపుడు జంతువులని పెంచుతుంటారు. కొంతమంది వాటి కోసం ప్రత్యేక భోజనం పెడితే, మరికొంతమంది ఇంట్లో వారి కోసం వండుకున్నవే వాటికి కూడా పెడతారు. కానీ, మనుషులు, జంతువుల జీర్ణ వ్యవస్థ ఒకేలా ఉండదు. మీరు తినేవి వాటికి జీర్ణం కాకపోవచ్చు. దీని వల్ల అవి చెప్పలేవు. కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. పెంపుడు జంతువులు సరిగ్గా పెరగాలంటే పోషకాలతో కూడిన ఫుడ్ కావాలి. అలాంటి ఫుడ్స్ ఏంటో ముందుగా తెలుసుకోవాలి.

ఆపిల్స్‌లో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందులో ఫైబర్ కూడా ఉంటుంది. దీని వల్ల మీ పెట్స్‌కి జీర్ణ సమస్యలు ఉండవు. వీటిని అలానే ముక్కలుగా కట్ చేసి వేయొచ్చు. అలా తినకపోతే ఏవైనా అవి తినే ఫుడ్‌లో కలిపి పెట్టొచ్చు. క్యారెట్స్‌లో కూడా విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. ఇవి కుక్కల్లో ఇమ్యూనిటీని పెంచుతాయి. చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అందుకే క్యారెట్స్ ముక్కల్ని కాకుండా పెట్స్‌కి పెట్టొచ్చు. చేపలు కూడా మన ఇంట్లోని పెంపుడు జంతువులకి చాలా ఇష్టం. కుక్కలు అయితే, వీటిని తినడానికి ఎక్కువగా ఇష్టపడతాయి. వీటిని తినిపించడం వల్ల ప్రోటీన్ అందడమే కాకుండా ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇందులోని విటమిన్ బి కంటెంట్ కుక్కల రక్తప్రసరణ, జీర్ణ వ్యవస్థని హెల్దీగా చేస్తాయి. ప్రతి ఒక్కరి ఇళ్లల్లోనూ రైస్ వండుతుంటారు. ఈ రైస్‌ని మీ పెంపుడు జంతువులకి పెట్టొచ్చు. దీని వల్ల ఎలాంటి జీర్ణ సమస్యలు ఉండవు.



సన్నగా తరిగిన బీన్స్ కుక్కలకి పెట్టొచ్చు. దీని వల్ల ఐరన్, విటమిన్ కె అందుతుంది. వీటిని పచ్చిగా వండి లేదా, వండి ఎలా అయినా పెట్టొచ్చు. పుచ్చకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీ పెంపుడు జంతువులు డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సి, బి 6లు కూడా ఉన్నాయి. కానీ, వీలైనంత వరకూ వాటి విత్తనాలు వేయకుండా చూసుకోండి.

ఇలా కొన్ని ఫుడ్స్‌ని మనం పెంచుకునే కుక్కలకి పెట్టొచ్చు. వీటితో పాటు పెట్స్ ఎక్స్‌పర్ట్స్ సూచించే ఫుడ్స్ కూడా పెట్టాలి. అదే విధంగా, వాటిని రోజూ ఈవెనింగ్ బయటికి తీసుకెళ్ళడం నడిపించడం చేస్తుండాలి. ఇలాంటివి చేస్తుంటే మీ పెట్స్ ఎంతో హెల్దీగా ఉంటాయి.



# ఆసనాలు చేస్తే జలుబు, దగ్గు తగ్గుతుంది..

ధ్యానం, యోగా, వర్కౌట్, మంచి ఫుడ్ తీసుకోవడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీని వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. ఈ ఆసనాలు చేస్తే జలుబు, దగ్గు త్వరగా తగ్గుతుంది..

వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా కొన్ని సమస్యలు వస్తాయి. వీటి వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలొస్తాయి. బాడీలో ఇమ్యూనిటీ తగ్గడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తాయి. జలుబు, దగ్గు చూడ్డానికి పెద్ద సమస్యలు కానప్పటికీ ఇవి ఇవి చాలా చిరాకు పట్టిస్తాయి. వీటిని పెద్దగా పట్టించుకోకపోతే దగ్గు సమస్య కఫంగా మారుతుంది. దీని వల్ల శ్వాస సమస్యలు కూడా పెరుగుతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో. ఇలాంటివాటికి కేవలం మెడిసిన్ వాడడమే కాకుండా పూర్తిగా సమస్యని దూరం చేయాలంటే కొన్ని యోగాసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. ఈ పర్వతాసనం చేయడం వల్ల కూడా జలుబు, దగ్గుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఇందుకోసం ముందుగా సుఖాసనంలో కూర్చోవాలి. ఆ తర్వాత రెండు చేతులని నెమ్మదిగా పైకి లేపాలి. అరచేతులని ఒకదానికొకటిని కలపండి.



ఇప్పుడు రెండింటినీ కలిపి కళ్ళు మూసి దీర్ఘంగా ఊపిరి పీల్చి శ్వాసని వదులుతూ చేతులని విడదీయండి. రోజుకి రెండు, మూడు సార్లు చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు సక్రమంగా జరుగుతాయి. ఛాతీలో అంటుకున్న కఫం దూరమై జలుబు, దగ్గు సమస్యలు దూరమవుతాయి. ముందుగా నేలపై యోగా మ్యాట్ వేసి రెండు కాళ్ళని మడిచి నిటారుగా కూర్చోవాలి. ఇప్పుడు మీ కుడి, ఎడమ చేతులని తుంటి ఎముకలపై ఉంచాలి. ఇప్పుడు నడుముని వెనక్కి వంచి తల పైకెత్తి ఆకాశం వైపు చూడాలి. ఈ టైమ్‌లోనే దీర్ఘంగా ఊపిరి పీల్చుకుని రెండు నిమిషాల పాటు అలానే ఉండి వెనక్కి వంగి, తలని పక్కనుండి పక్కకు తిప్పండి. ఈ యోగాసనం కష్టంగా అనిపించినప్పటికీ చాలా మంచిది. కాబట్టి, ప్రతిరోజూ కనీసం రోజుకి రెండు సార్లు చేస్తే దగ్గు, జలుబు తగ్గుతుంది.




# విశ్రాంతి తీసుకున్నా.. నీరసం, అలసట తగ్గట్లేదా..?

దీన్నే మైయాల్జిక్ ఎన్సెఫలోమైలిటిస్ అని కూడా పిలుస్తారు. ఈ సమస్య ఉంటే.. విపరీతమైన అలసట ఉంటుంది. విశ్రాంతి తీసుకున్నా అలసట, నీరసం దూరం కావు. ఈ సమస్య కనీసం ఆరు నెలల పాటు కొనసాగుతుంది. క్రానిక్ ఫెటీగ్ సింగ్రోమ్ రావడానికి గల కచ్చితమైన కారణాలను ఇంకా గుర్తించలేదు, అయితే ఇది వైరల్ ఇన్ఫెక్షన్లు, రోగనిరోధక వ్యవస్థ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి వంటి కారణాల వచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్రానిక్ ఫెటీగ్ సింగ్రోమ్ లక్షణాలు, నివారణ చిట్కాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.



లక్షణాలు.. అలసట, బలహీనమైన జ్ఞాపకశక్తి , ఏకాగ్రత తగ్గడం, నిద్ర సరిగ్గా లేకపోవడం, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, గొంతు నొప్పి, విస్తరించిన శోషరస కణుపులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రోజురోజుకూ తీవ్రం అవుతాయి. నివారణ.. సమతుల్య జీవనశైలి, ఒత్తిడి తగ్గించుకోవడం, ప్రశాంతమైన నిద్ర, అధిక శ్రమను నివారించడం వంటి కొన్ని సాధారణ పద్ధతులు క్రానిక్ ఫెటీగ్ సింగ్రోమ్‌ను నివారించడానికి సహాయపడతాయి.

పని తగ్గించుకోండి..అధిక శ్రమ కారణంగా.. లక్షణాలు తీవ్రమవుతాయి. సమతుల్య దినచర్యను ఏర్పరచుకోవడం, శారీరక శ్రమ తగ్గించుకోవడం, పనులను విభజించుకోవడం వంటివి చేస్తే.. లక్షణాలు తగ్గుతాయి. అవసరమైనప్పుడు మీ శరీరానికి విశ్రాంతినివ్వండి. లక్షణాలును తగ్గించుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. స్థిరమైన నిద్ర షెడ్యూల్‌ను మెయింటేన్ చేయండి. నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు ప్రాక్టిస్ చేయండి. ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి క్రానిక్ ఫెటీగ్ సింగ్రోమ్ లక్షణాలను తీవ్రతరం చేస్తాయి. మైండ్‌ఫుల్‌నెస్, యోగా, నచ్చిన పనులు చేయడం వంటివి మీ ఒత్తిడిని తగ్గిస్తాయి. సమతుల్య ఆహారం తీసుకోండి.. సమతుల్య ఆహారం మీ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో సహా పోషకాలు సమృద్ధిగా ఉండే డైట్‌పై దృష్టి పెట్టండి. సరిపడా నీళ్లు తాగండి.. డీ హైడ్రేషన్ అలసట, ఇతర లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. సరైన హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడానికి రోజంతా నీరు పుష్కలంగా త్రాగాలి. కెఫిన్, ఆల్కహాల్‌ను పరిమితం చేయండి. ఎందుకంటే.. ఇవి నిద్రకు భంగం కలిగిస్తాయి, డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. సున్నితమైన వ్యాయామాలు చేయండి.. తీవ్రస్థాయి వ్యాయామాలు.. క్రానిక్ ఫెటీగ్ సింగ్రోమ్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. ఉన్నావారికి.. సున్నితమైన, తక్కువ ప్రభావవంతమైన వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయి. వాకింగ్, స్విమ్మింగ్, స్రెచ్చింగ్ వంటి వ్యాయామాలు.. మేలు చేస్తాయి.



# ప్లేట్‌లెట్ల కౌంట్ పెంచుతాయి..!







ప్లేట్‌లెట్లు తగ్గటం, రక్తం చిక్కపడటం, రక్తస్రావం వంటి చిక్కులకు దారితీస్తుంది. డెంగీ జ్వరం ఉంటే.. ఒళ్లంతా కాలిపోయేంత జ్వరం..కదిలితే ఎముకలు విరిగిపోయేట్టు నొప్పులు..వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగీ జ్వరం వచ్చిన కొంతమందిలో ప్లేట్‌లెట్లు పడిపోతుంటాయి. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పెంచడానికి 5 ఆకులు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. బొప్పాయి ఆకు.. డెంగీ పేషెంట్స్‌లో ప్లేట్‌లెట్ల కౌంట్ పెంచడానికి బొప్పాయి ఆకుల రసం ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. బొప్పాయి ఆకులతో కషాయం తయారు చేసుకుని.. రోజుకు రెండుసార్లు తాగవచ్చు. బొప్పాయి ఆకు రసం తాగితే.. ప్లేట్‌లెట్స్ వేగంగా పెరగడంతో పాటు.. జ్వరంగా కూడా తగ్గుతుంది.

వేప ఆకులు.. వేపాకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి హైపర్ గ్లైసెమిక్, యాంటి అల్సర్, యాంటి మలేరియల్, యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్, యాంటి ఆక్సిడెంట్, యాంటి మ్యుటాజెనిక్, యాంటి కార్సినోజెనిక్ గుణాలు ఉంటాయి. ఆల్కలాయిడ్స్, రెసిన్స్, గమ్, ఫ్లోరైడ్, సల్ఫర్, టానిన్స్, ఆయిల్స్, సపొనిన్స్, ఫ్లేవనాయిడ్స్, స్టెరాల్స్, కాల్షియం లాంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఇది ప్లేట్‌లెట్స్ కౌంట్ కూడా పెంచుతుంది. డెంగీ పేషెంట్స్ వేప ఆకులను నీటిలో మరిగించి తీసుకుంటే.. మేలు జరుగుతుంది.

జామ ఆకులు.. జామ ఆకులు డెంగీని తగ్గించడానికి.. ఔషధంలా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు మెండుగా ఉంటాయి. ఐదు జామఆకులను రెండు గ్లాసుల నీళ్లలో వేసి సగం అయ్యే వరకు మరిగించండి. అవి గోరువెచ్చగా అయిన తర్వాత.. ఒక స్పూన్ తేనె కలిపి తాగండి. ఇలా రోజుకు రెండు మూడు సార్లు తాగితే.. ప్లేట్‌లెట్ల కౌంట్ పెరుగుతుంది.

నేలవేము.. నేలవేములో డెంగీ నుంచి కోలుకోవడానికి సహాయపడే.. యాంటీవైరల్ గుణాలు ఉంటాయి. ఈ ఆకులు ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. డెంగీ పేషెంట్స్ నేలవేము ఆకుల కషాయాన్ని తీసుకుంటే.. మేలు జరుగుతుంది.

బిరియానీ ఆకు.. డెంగీ పేషెంట్స్ బిరియానీ ఆకును నీటిలో మరిగించి తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ప్లేట్‌లెట్ల కౌంట్‌ను పెంచుతుంది. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ డాక్టర్ ఇచ్చే మందులను నిర్లక్ష్యం చేయకూడదని గుర్తుంచుకోండి.

# తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు

తెలంగాణ ప్రజలకు అలర్ట్. రాష్ట్రంలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. యాదాద్రి జిల్లా నేలపట్లలో వారం క్రితం వెయ్యి కోళ్లు మృతి చెందగా.. తాజాగా బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. దీంతో ఆ గ్రామంలో పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. గ్రామానికి 10 కి.మీ చికెన్ విక్రయాలపై ఆంక్షలు విధించారు. చికెన్ తినే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గతకొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. ఏపీలో లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అధికారిక లెక్కల ప్రకారం.. 5 లక్షల కోళ్లు చనిపోయాయి. ఏపీలోని గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో అప్రమత్తమైన తెలంగాణ సర్కార్.. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి వచ్చే కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ కోళ్లు చనిపోతున్నాయి. తాజాగా.. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రాష్ట్రంలో మొదటి బర్డ్ ఫ్లూ కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



గత వారం రోజుల క్రితం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్లఫామ్‌లో దాదాపు వెయ్యి కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్ల శాంపిల్స్‌ను టెస్ట్‌లకు పంపించారు. తాజాగా.. ఆ కోళ్ల మృతిపై రిపోర్ట్స్ వచ్చాయి. రిపోర్ట్స్‌లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన తొలి కేసు ఇదే. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నేలపట్ల గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి పది కిలోమీటర్ల పరిధిలో ఎవరూ కోళ్లను విక్రయించటా నికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. ఇక నల్గొండ జిల్లా కేతపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలోని గత కొన్ని రోజుల క్రితం కోళ్లు మృతి చెందాయి. పలువురి రైతులకు చెందిన ఫారాలలో బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 7 వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. హైదరాబాద్ నుండి వచ్చిన జోనల్ డాక్టర్లు కోళ్లకు చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 7000 కోళ్ల మరణంతో దాదాపు 3 లక్షల నష్టం చవిచూసినట్లు వాపోయారు. అధికారులు జేసీబీల సాయంతో చనిపోయిన కోళ్లను పూడ్చిపెట్టారు. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ రాష్ట్రంలోని చికెన్ విక్రయాలపై పడింది. ప్రజలు చికెన్ వంటకాలు తినేందుకు జంకుతున్నారు. గత 15 రోజుల క్రితం వరకు కేజీ చికెన్ రూ. 240 వరకు ఉండగా.. ప్రస్తుతం రూ.160 వరకు పడిపోయింది. సేల్స్ సగానికి పైగా తగ్గిపోయాయి. హైదరాబాద్‌లో చికెన్ బిర్యానీపైనా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ పడింది. ప్రజలు చికెన్‌కు బదులుగా చేపలు, మటన్ తినేందుకు మొగ్గు చూపుతున్నారు. చికెన్‌ను సరైన టెంపరేచర్ వద్ద ఉడికించి తింటే ఏ ప్రమాదం ఉండదని డాక్టర్లు, నిపుణులు చెబుతున్నా.. ప్రజలు మాత్రం తినేందుకు ఇష్ట పడటం లేదు. దీంతో చికెన్ వ్యాపారులు, ఫౌల్ట్రీ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నడిరోడ్డుపై తండ్రిని చంపిన కొడుకు

హైదరాబాద్ కుషాయిగూడలో దారుణం ఘటన చోటు చేసుకుంది. కన్న తండ్రిని ఓ కుమారుడు కిరాతకంగా హత్య చేశాడు. పట్టపగలు అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై కత్తితో విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు. హత్య జరిగే సమయంలో చాలా మంది అక్కడే ఉన్నా.. వేడుక చూశారే తప్ప అతడ్ని రక్షించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. కుటుంబ కలహాల కారణంగానే హత్య జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

హైదరాబాద్ కుషాయిగూడలో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలు నడిరోడ్డుపై అందురూ చూస్తుండగానే.. ఓ కుమారుడు కన్న తండ్రిని హతమార్చాడు. కత్తితో విచక్షణారహితంగా పొడిచి దారుణంగా చంపేశాడు. ఈ ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి, అతని కుమారుడు సాయి కుమార్ ఇద్దరూ కూడా ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. అయితే తండ్రి మొగిలి మద్యానికి బానిసయ్యాడు. వచ్చే డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతూ ప్రతి రోజూ ఇంట్లో గొడవకు దిగేవాడు. తాగి గొడవ చేయవద్దని కుమారుడు సాయికుమార్ ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు.

దీంతో విసిగిపోయిన కుమారుడు తండ్రి మొగిలిని హతమార్చేందుకు సిద్ధమయ్యాడు. అందుకు సమయం కోసం ఎదురు చూశాడు. ఇవాళ మధ్యాహ్నం లాలాపేట ఇంటి నుంచి మొగిలి ఆర్టీసీ బస్సులో బయలుదేరగా.. అతడిని సాయి కుమార్ తన బైక్‌పై వెంబడించాడు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ వద్ద తండ్రి మొగిలి బస్సు దిగగా.. ఆ వెంటనే ఆకస్మాత్తుగా అతడిపై దాడికి తెగబడ్డాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితగా పొడిచాడు. తండ్రి మొగిలి తప్పించుకునే ప్రయత్నం చేసినా.. వెంబడించి వేటాడి దారుణంగా పొడిచి చంపాడు. అందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. మొగిలిని కుమారుడు హత్య చేస్తుంటే.. అక్కడ ఉన్నవారు వేడుక చూశారే తప్ప ఏ ఒక్కరూ కూడా రక్షించే ప్రయత్నం చేయలేదు. కొందరైతే తమ సెల్‌ఫోన్లలో హత్యోదం తాన్ని వీడియోలు తీశారు. సాయి కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత.. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమీపంలో ఉన్న శ్రీకర హాస్పిటల్‌లో చికిత్స పొందు తూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృత దేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణంగానే తండ్రి మొగిలిపై సాయికుమార్ దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. విచారణను కొనసాగిస్తున్నారు.




## హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్..

ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని ఇండ్లు, వ్యాపార సముదాయాల యజమానులకు జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పెండింగ్ బకాయిలు పూర్తిగా చెల్లించాలన్నారు. లేదంటే ప్రాపర్టీస్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే 100కు పైగా భవనాలు సీజ్ చేశామని.. దాదాపు 6 లక్షల మందికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు చెప్పారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్ఎంసీ అలర్ట్ జారీ చేసింది. ప్రాపర్టీస్ ట్యాక్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయింది. ఈ ఫైనాన్షియల్ ఇయర్ ముగుస్తుండటంతో.. మార్చి నెలాఖరు నాటికి మరో రూ.600 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవడమే టార్గెట్‌గా కఠిన చర్యలకు రెడీ అయింది. ట్యాక్స్ చెల్లించని ప్రైవేటు హాస్పిటల్స్, విద్యా సంస్థలు, రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతరత్రా వ్యాపార సముదాయాలకు తాళం వేయాలని నిర్ణయించారు. గత వారం రోజుల వ్యవధిలో 100 భవనాలను సీజ్ చేశారు.

జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు రూ.5 లక్షలకు మించి ఉన్న భవనాలు




నగరంలో 4 వేలకుపైగా ఉన్నాయి. అత్యధికం గా జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 700 వరకు నిర్మాణా లు ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత ఖైరతాబా ద్‌లో 650 నిర్మాణాలు, గోషామహల్‌లో 550 నిర్మాణాలు, బేగంపేటలో 280, సరూర్‌నగర్ లో 180, అంబర్‌పేట్‌లో 140 నిర్మాణాలు, మెహిదీపట్నంలో 150 వరకు నిర్మాణాలు న్నాయి. వాటి నుంచి రూ.4 వేల కోట్ల వరకు పన్ను వసూలు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ట్యాక్స్ వసూళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం శేరిలింగంపల్లి జోన్ నుంచి ఆశించిన స్థాయిలో వసూళ్లు లేవని జీహెచ్ ఎంసీ అధికారులు తెలిపారు.

మల్టీ లెవల్ బిల్డింగులు, అనేక వ్యాపార సంస్థలున్న హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చి బౌలి, చందానగర్, మియాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లో బకాయిదారులను సంప్రదించి పన్ను వసూలుపై దృష్టి పెట్టారు. ఇప్పటికే ఇప్పటికే 6 లక్షల మంది యజమానులకు నోటీసులు జారీ చేసేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. ట్రేడ్ లైసెన్సులు తీసుకోని వారికి, గతంలోని లైసెన్సులు పునరుద్ధరించుకోని వారిని మరో లక్షన్నర మందిని గుర్తించి వారికి కూడా నోటీసులు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న పన్నులు చెల్లించాలని లేదంటే బిల్డింగు లు సీజ్ చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక నుంచి పన్ను వసూళ్లపై కఠినంగా వ్యవహరిస్తామని.. ఎంతటివారైనా పన్నులు చెల్లించకపోతే తాళాలు పడాల్సిందేనని చెబుతున్నారు. కాబట్టి ఇంకా ఎవరైనా ట్యాక్స్ కట్టని వారు ఉంటే వెంటనే వాటిని క్లియర్ చేయాలని సూచిస్తున్నారు.

## రూ.3 వేల కోట్లతో, డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. రూ.3 వేల కోట్లతో స్వయంఉపాధి పథకాలను అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కొత్త పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే రైతులకు రైతుభరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేసింది. త్వరలోనే చేనేత రుణాలు సైతం మాఫీ చేస్తామని స్పష్టం చేసింది. తాజాగా.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.3 వేల కోట్లతో స్వయంఉపాధి పథకాలను తీసుకొస్తామంది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రానున్న రెండు నెలల్లో ఈ పథకాలు అమలు చేయాలని భట్టి అధికారులను ఆదేశించారు. స్వయం ఉపాధి పథకాల అమలు కోసం సంబంధిత శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సంక్షేమ శాఖల్లోని హాస్టల్స్, గురుకులాలకు సంబంధించిన అద్దెలు, డైట్ బిల్లులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లించాలని స్పష్టం చేశారు. పోడు భూముల్లో సోలార్ పవర్ ఆధారంగా సాగు విస్తీర్ణం కూడా పెంచాలన్నారు. రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు రైతులకు మేలు జరిగేలా కొత్తగా అవకాడో, వెదురు వంటి పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రెండేళ్లలో ఫలితాలు వచ్చేలా చేయాలని అధికారులకు సూచించారు. సంక్షేమ శాఖల్లో పథకాల అమలు కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని ఈ సందర్భంగా భట్టి స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.3 వేల కోట్లతో పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గురుకులాలు, హాస్టల్స్ పెండింగ్ బిల్లులపై సంబంధిత అధికారులు బాధ్యత తీసుకుని ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు వీటిని మంజూరు చేయించుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల ఖర్చుకు వినియోగపత్రాలు సమర్పించి, వెంటనే నిధులు రాబట్టాలన్నారు. సంక్షేమ గురుకులాలు, హాస్టల్స్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారుల పర్యటనలు నిరంతరం కొనసాగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చుపై అధికారులు నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు ఆలస్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి అధికారులకు సూచించారు.

## మార్చి 1 నుంచి నిప్పుల కుంపటే..

తెలంగాణలో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 10 గంటల నుంచి మాడు పగిలే ఎండల తో ప్రజలు అల్లాడిపోతు న్నారు. మార్చి 1 నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరి స్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు. తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మొదలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు.

రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు.

రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శు క్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది. ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు. తాజాగా శు క్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లేకపోవటమే మంచిదని సూచిస్తున్నారు.

## చికెన్ ఉడకలేదని ట్విట్టర్‌లో ఫిర్యాదు..

చికెన్ ఉడకలేదని కస్టమర్ ఫిర్యాదు చేయటంతో రెస్టారెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన జీహెచ్ఎంసీ ఫుడ్ సెఫ్టీ అధికారులు. ఆన్‌లైన్‌లో ఓ కస్టమర్ ఫుడ్ ఆర్డర్ పెట్టగా.. ఉడికీఉడకని చికెన్ ఐటం పంపించటంతో ఆగ్రహంతో అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు నోటీసులు జారీ చేశారు. డెలివరీ బాయ్ పెట్టిన ఆర్డర్ ఇంటికి తెచ్చి ఇచ్చాడు. పార్శిల్ ఓపెన్ చేసి ఒక ముక్క తిన్నాడో లేదో.. ఏదో తేడా కొట్టింది. చికెన్ ఏమాత్రం ఉడకలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు వినియోగదారుడు రెస్టారెంట్‌పై తెలంగాణ ఫుడ్ సెఫ్టీ అధికారులకు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఫుడ్ సెఫ్టీ అధికారులు రెస్టారెంట్‌కు షాక్ ఇస్తూ నోటీసులు జారీ చేసారు.

ఉడకని చికెన్, అపరిశుభ్రత కారణంగా జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు నెక్సెస్ మాల్‌లోని చైతన్య ఫుడ్ కోర్టు యజమానికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఫుడ్ సెఫ్టీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10న ఓ కస్టమర్ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేశాడు. డెలివరీ కంపెనీ ద్వారా చైతన్య ఫుడ్ కోర్టులో చికెన్ బిర్యానీ తెప్పించుకున్నాడు. అయితే వచ్చిన ఆర్డర్ రుచి చూడగా.. చికెన్ సరిగా ఉడకలేదు. దీంతో వెంటనే ట్విట్టర్‌లో ఎక్స్‌లో ఫిర్యాదు చేశాడు. అధికారులు ఫుడ్ కోర్టులో తనిఖీలు చేపట్టారు. అపరిశుభ్రత ప్రదేశాల్లో వంటకాలు వండి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఫుడ్ కోర్టు యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడో రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉంటుందని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇక బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు చికెన్ వంటకాలు తినేందుకు జంకుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యల్లో కోళ్లు చనిపోతుండటంతో చికెన్ విక్రయాలపై ఆ ప్రభావం పడింది. కస్టమర్లు లేక చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. పౌల్ట్రీ రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారు. సరైన టెంపరేచర్‌లో చికెన్ ఉడికిస్తే.. ఎలాంటి ప్రమాదం లేదని చెబుతున్నా.. ప్రజలు భయంతో చికెన్‌కు దూరంగా ఉంటున్నారు. దీంతో హైదరాబాద్ ఉప్పల్‌లో వెంకోబ్ చికెన్ షాప్ వారి ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళ నిర్వహించారు. బర్డ్ ఫ్లూ రూమర్స్‌తో చికెన్ వినియోగంపై అవగాహన కోసం ఉప్పల్ చిలకనగర్‌లో ఈ ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఇందులో దాదాపు 2500 కేజీల చికెన్ ఫ్రై, 2500 గుడ్లు ఉచితంగా పంచిపెచ్చారు. చికెన్ తినటం వల్ల ఎలాంటి రోగాలు రావని.. దానివల్ల ప్రజలకు ఎలాంటి అపాయం జరగదని చెప్పారు. అన్ని బ్రాంచీల్లో ఉచితంగా వారం రోజుల పాటు పంపిణీ చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.



## మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలోని టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది కార్మికులను ప్రాణాలతో రక్షించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీక్ అయ్యి మట్టి కుంగిందని.. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టి కొందరు కార్మికులను బయటకు పంపించారన్నారు. కార్మికులను కాపాడేందుకు %చీణ=ఖీ%, ఆర్మీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నామన్నారు.

కుప్పకూలిన విషయం తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా ఆమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద ఇవాళ ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్ 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది కార్మికులు పని చేస్తుండగా.. వారిలో 42 మంది బయటకు వచ్చారు. మరో 8 మంది కార్మికులు లోపలే చిక్కుకుపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సందర్శించారు. అక్కడి పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేసారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్ని్న్నామన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ నిపుణుల సహాయం తీసుకుంటామన్నారు.

'ఉదయం 8.30 గంటలకు పనులు ప్రారంభం అవగానే ఒక సైడ్ నుండి నీళ్లు టన్నెల్‌లోకి ప్రవేశించటం మొదలైంది. మొత్తం 50 మందిలో 42 మంది సురక్షితంగా బయటకు వచ్చారు. మిగతా 8 మందిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝూర?ండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. చీకటిగా ఉండటంతో లోపల చిక్కుకుపోయినవారి వెదుకులాట ఇబ్బందిగా మారింది. నీళ్లు టన్నెల్‌లో నిండిపోవడం వల్ల మట్టి కలిసిపోయి మొత్తం బురద మయంగా మారినట్లు తెలుస్తోంది.

ఘటనకు కొన్ని క్షణాలకు ముందు పెద్ద శబ్దం వచ్చినట్లు మిగతా కార్మికులు చెప్పారు. బోల్ట్స్ ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్స్ కిందపడిపోయాయి. ఈ ఘటనతో విద్యుత్ వైర్లు కూడా తెగిపోయి మొత్తం చీకటి అలుముకుంది. ఉత్తరాఖండ్‌లో ఆ మధ్య ఇలాంటి ఘటన జరిగినపుడు ఎలా అందులో చిక్కుకున్న కార్మికులను బయటికి తెచ్చారో తెలుసుకుంటున్నాం. నిపుణులతో మాట్లాడుతున్నాం. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ , నిపుణుల సహాయం తీసుకుంటాం. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయి.' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. వారిద్దరూ కేఆర్ బ్రదర్స్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా మారిందని.. ఆ రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజమైన పోరాటం చేస్తున్నది బీజేపీ మాత్రమేనని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని.. వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కాంగ్రెస్‌పై పోరాడుతున్న చరిత్ర బీజేపీ పార్టీదేనని.. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. పనీపాట లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి లోపాయికారీగా సపోర్ట్ చేస్తున్నది బీఆర్ఎస్ పార్టీనేనని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా అందుకే అరెస్టు చేయటం లేదన్నారు. (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. ఇంకా నీ అహంకారం పోలే. పర్సనల్‌గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను.

నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్‌పై కొట్లాడేది బీజేపీయే. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ పార్టీకి మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపై.. 10 ఏళ్ల కేసీఆర్ పాలనపై, మోదీ పాలనపై ఎవరేం చేశారో ? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి.' అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# మీడియా ముందుకు మహేష్-జక్కన్న?



మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో రూపొందుతున్న SSMB29 సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది. హైదరాబాద్ శివారులో ఉన్న అల్యూమినీయం ఫ్యాక్టరీలో అయితే గత కొన్ని నెలలుగా ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి. రీసెంట్‌గానే అక్కడే పూజా కార్యక్రమాలు కూడా కానిచ్చేశారు. మరి ఇప్పుడు షూటింగ్ కూడా స్టార్ట్ చేశారని అంటున్నారు. ఆ షూటింగ్ కంప్లీట్ కాబోతోందని టాక్. త్వరలోనే యూనిట్ విదేశాలకు చెక్కేస్తుందని సమాచారం. ఆ షెడ్యూల్‌కి ముందు రాజమౌళి అండ్ టీం మీడియా ముందుకు రాబోతున్నారు. ఆ సమయంలో SSMB29 సినిమాకు సంబంధించిన ప్రశ్నలన్నింటికీ సమాధానం లభించే అవకాశాలు ఉన్నాయి.

సూపర్ స్టార్ మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతి కానుకగా 'గుంటూరు కారం' సినిమాతో వచ్చారు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో చేస్తున్న మహేష్ బాబు మూవీపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలో పాన్ ఇండియా రేంజ్‌ను దాటేసిన రాజమౌళి ఈసారి పాన్ వరల్డ్ మూవీని రూపొందించేందుకు గాను కాస్త ఎక్కువ సమయం తీసుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు కథ, స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసిన రాజమౌళి అండ్ టీం ఇటీవలే రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించినట్టుగా సమాచారం. సినిమా షూటింగ్ లాంఛనంగా ప్రారంభం అయినా ఇప్పటి వరకు అందుకు సంబంధించిన ఫోటోలు మాత్రం బయటకు రాలేదు. SSMB29 సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయిందనే విషయాన్ని సైతం రాజమౌళి చెప్పేందుకు రాజమౌళి ఆసక్తి చూపించలేదు. ఆ మధ్య ఒక సినిమా ఈవెంట్‌లో యాంకర్ సుమ అడిగినా విషయాన్ని రాజమౌళి దాటవేశారు. సినిమాకు సంబంధించిన అన్ని విషయాలను ఒక మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించడం రాజమౌళి అలవాటుగా వస్తుంది.

ఆర్ఆర్ఆర్ సినిమా ప్రారంభం సమయంలోనూ హీరోలు ఎన్టీఆర్, రామ్ చరణ్‌తో కలిసి రాజమౌళి మీడియా ముందుకు వచ్చారు. ఆ మీడియా సమావేశంలో సినిమా గురించి ఎన్నో విషయాలను వెల్లడించారు. అదే సమయంలో స్టోరీ లైన్ పై జనాలకు ఒక ఐడియా ఇచ్చేస్తారు.

ఇప్పుడు మహేష్ బాబుతో రూపొందిస్తున్న సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్‌కి రాజమౌళి సిద్ధం అవుతున్నారని సమాచారం అందుతోంది. హైదరాబాద్ అల్యూమీనియం ఫ్యాక్టరీలో జరుగుతున్న మొదటి షెడ్యూల్ ముగింపు దశకు చేరుకుందని టాక్. మహేష్ బాబు, ప్రియాంక చోప్రాతో పాటు ముఖ్య నటీ నటులపై గత



కొన్ని రోజులుగా షూటింగ్ జరుగుతోంది. మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుని రెండో షెడ్యూల్ కోసం ఆఫ్రికా కి వెళ్లేందుకు రాజమౌళి అండ్ టీం రెడీ అవుతున్నారని అంటున్నారు. ఆఫ్రికా వెళ్లడానికి ముందు రాజమౌళి మీడియా ముందుకు రావాలని భావిస్తున్నట్లు సమాచారం.
మహేష్ బాబు,
ప్రియాంక చోప్రాతో కలిసి
రాజమౌళి మీడియా ముందుకు వస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఆఫ్రికా షెడ్యూల్‌ను చాలా ఎక్కువ రోజులు రాజమౌళి ప్లాన్ చేశారని తెలుస్తోంది. ఆఫ్రికా షెడ్యూల్ కంటే ముందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం ద్వారా సినిమాకు సంబంధించిన బజ్ క్రియేట్ చేయడంతో పాటు, లేనిపోని పుకార్లకు తెర దించినట్లు అవుతుందని రాజమౌళి భావిస్తున్నారట. త్వరలోనే %జూవీదీ%29 సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్ అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు లుక్‌తో పాటు ఇతర విషయాల గురించి రాజమౌళి ఏం చెబుతారా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు, ప్రియాంక చోప్రా కాకుండా మరో హీరోయిన్ ఈ సినిమాలో ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై కూడా రాజమౌళి స్పందిస్తారో చూడాలి.

# మజాకా ఫోక్ సాంగ్‌పై రియాక్షన్ ఇదే

అసలు ముందుపడి చేయాలని అనుకుంటున్న మనకే.. ఓ క్లారిటీ లేదు.. మనమే ఓ మాట మీద లేం.. మనమంతా కలిసి మిగతా వాళ్లని నడిపించడం అంటే కాస్త కష్టమే.. మనలో మనకే సఖ్యత కుదరడం లేదు.. ముందు మనం ఒకటి డిసైడ్ అవ్వాలి.. ముందు మీ నుంచి, మా నుంచి కొంత మంది కలిసి సందేశ్ దగ్గరకు వెళ్లి మాట్లాడాలి.. ఇక సందేశ్ నిర్ణయం మీదే మన ఈవెంట్‌ను ప్లాన్ చేద్దాం.. ఆ తరువాతే మనం ఎక్కువగా చర్చించుకుందాం..

యూట్యూబ్‌లో హిట్ అయిన ఫోక్ సాంగ్స్‌ను సినిమాల్లో వాడుతుంటారు. డీజే సాంగ్స్‌ని రీమేక్ చేసి సినిమాల్లో పెట్టుకుంటూ ఉంటారు. అయితే ఒరిజినల్ పాటలతో పోల్చితే సినిమాల్లో పెట్టుకున్న పాటల్లో ఆ ఫీల్ కనిపించదు. ఇప్పుడు సొమ్మసిల్లిపోతున్నవే అనే పాట విషయంలోనూ అదే జరిగింది. రాము రాథోడ్ పాడిన ఒరిజినల్ పాటకు వందల మిలియన్లు వచ్చాయి. ఆ వాయిస్, ఆ కంపోజిషన్ ఇలా ప్రతీ ఒక్క యాంగిల్‌లో పాట అదిరిపోయింది. మరీ ముఖ్యంగా ఆ ఫోక్ సాంగ్‌కు రాము రాథోడ్ గాత్రం చక్కగా సరిపోయింది.



అదే పాటను ఇప్పుడు సందీప్ కిషన్ మజాకా సినిమాకు వాడుకున్నారు. కొన్ని లిరిక్స్ కూడా చేంజ్ చేశారు. రాము రాథోడ్ రాసిన ఈ పాటకు ప్రసన్న కొన్ని లిరిక్స్ యాడ్ చేసుకున్నాడు. సింగర్ రేవంత్ చేత ఈ పాటను పాడించుకున్నారు. అయితే ఈ పాటకు ఆ గాత్రానికి ఏ మాత్రం సెట్ అవ్వలేదు అని జనాలు కామెంట్లు చేస్తున్నారు. రేవంత్ వాయిస్ ఈ పాటకు న్యాయం చేయలేదంటూ యూట్యూబ్‌లో కామెంట్లు వినిపిస్తున్నాయి.

రాము రాథోడ్ వాయిస్ బాగుంది.. ఆ పాటకు అదే సెట్ అయింది.. ఈ పాటను ఇలా చేసి చెడగొట్టారు అంటూ తిట్టి పోస్తున్నారు. అందరూ సింగర్ రేవంత్ వాయిస్ మీద కంప్లైంట్స్ చేస్తున్నారు. రాము రాథోడ్ పాడిన ఒరిజినల్ వర్షనే బాగుందని ప్రశంసిస్తున్నారు. సింగర్ రేవంత్ వాయిస్ సెట్ కాలేదు.. రాము రాథోడ్ వాయిసే బాగుందని అని యూట్యూబ్‌లో ఈ పాట కింద మొత్తం ఒకే కామెంట్ కనిపిస్తోంది. ఇలా మంచి ఫీల్ ఉండే పాటల్ని చెడగొట్టకండి అంటూ నెటిజన్లు సలహాలు ఇస్తున్నారు. మరి చిత్రయూనిట్ ఇలా సింగర్‌ను ఎందుకు మార్చారో అర్థం కావడం లేదు. ఈ మజాకా చిత్రం ఫిబ్రవరి 26న రాబోతోన్న సంగతి తెలిసిందే.

# ఆగస్ట్ 1న మిరాయ్

తేజా సజ్జా మిరాయ్ రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే మిరాయ్ మీద అంచనాలు పెరిగాయి. అయితే ఏప్రిల్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని ఎప్పుడో ప్రకటించా రు. కానీ ఏప్రిల్‌లో కన్నప్ప, రాజా సాబ్ వంటివి వస్తున్నాయి కదా అని అంతా అనుకున్నారు. అయితే మిరాయ్ టీం ఇప్పుడు ఓ కొత్త డేట్‌ను ప్రకటించింది. ఆగస్ట్ 1న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నారట.

హను మాన్ సినిమా తరువాత తేజ సజ్జా మార్కెట్ పెరిగిందన్న సంగతి తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్బులో జాయిన్ అయిపోయాడు. అయితే తేజ సజ్జా మాత్రం మళ్లీ ఇంత వరకు ఆడియెన్స్ ముందుకు రాలేకపో యాడు. హను మాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల



ముందుకు తీసుకు రాలేకపోతోన్నాడు. ఇప్పుడు గత ఏడాది తేజ సజ్జా మిరాయ్ అనే ప్రాజెక్టుని ప్రకటించాడు. ఈ ఏప్రిల్‌లో రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. కానీ ఆ మూవీని ఇప్పుడు వాయిదా వేశారు. ఆగస్ట్ 1న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు.

మిరాయ్.. సూపర్ యోధ అనే క్యాప్షన్‌తో రాబోతోంది. ఈ చిత్రంలో మంచు మనోజ్ యాంటీగా కనిపించబోతోన్నాడు. మనోజ్, తేజ సజ్జా మధ్య వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌లు అదిరిపోతాయట. ఇక తేజ సజ్జా మళ్లీ ఓ సూపర్ హీరో పాత్రలో కనిపించి మెప్పించేందుకు రెడీ అవుతున్నాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. ఇక త్వరలోనే షూట్ ఫినిష్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో బిజీగా కానున్నారు.

సినిమాటోగ్రఫర్ కార్తిక్ ఘట్టమనేని దర్శకుడిగా తన సత్తాను చాటుకున్న సంగతి తెలిసిందే. ఈగల్ మూవీతో మంచి మేకర్‌గా మార్కులు సంపాదించుకున్నాడు. ఇప్పుడు ఈ మిరాయ్ కథతో మరోసారి మెప్పించేందుకు వస్తున్నాడు. ఈ మూవీలో తేజ సజ్జాకి హీరోయిన్‌గా రితికా నాయక్ నటించింది. ఇక ఈ కొత్త పోస్టర్, ఈ రిలీజ్ డేట్ ఇప్పుడు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది.

హనుమాన్‌తో వచ్చిన క్రేజ్‌ను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు తేజ సజ్జా. క్రేజ్ వచ్చింది కదా అని ఇష్టమొచ్చిన సినిమాలు, వచ్చిన ప్రతీ కథకు ఓకే చెప్పడం లేదనిపిస్తోంది. ఆచితూచి ప్రాజెక్టుల్ని ఎంచుకుంటున్నాడు. ఇక ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మళ్లీ తేజ సజ్జా ఎక్కడైనా కనిపిస్తాడా? లేదా? అన్నది కూడా చూడాలి. జై హనుమాన్ మూవీలో అయితే హన్మంతు పాత్ర ఉండదని సమాచారం.

# శివ శక్తిగా తమన్నా



తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టిక్ థ్రిల్లర్ 'ఓదెల 2'. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి. మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాశీ మహా కుంభమేళా వేదికగా లేటెస్టుగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేసారు.

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటిస్తోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల 2'. ఇది 2022లో వచ్చిన 'ఓదెల రైల్వే స్టేషన్' సినిమాకి సీక్వెల్. ఫస్ట్ పార్ట్ లో లీడ్ రోల్స్ ప్లే చేసిన హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలోనూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన తమన్నా ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాగ సాధు పాత్రలో ఆమె స్టన్నింగ్ లుక్ లో కనిపించింది. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో, మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసారు. తాజాగా మూవీ టీజర్ ను రిలీజ్ చేసారు.

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో 'ఓదెల 2' టీజర్ ను మేకర్స్ లాంచ్ చేసారు. దాదాపు రెండు నిమిషాల నిడివితో ఉన్న ఈ వీడియో మనల్ని 'ఓదెల 2' ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. 'ఓదెల రైల్వే స్టేషన్' స్టోరీ ఎక్కడ ముగిసిందో, అక్కడి నుంచే రెండో భాగం స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది. వశిష్ట ఎన్ సింహా దెయ్యంగా తిరిగొచ్చిన తర్వాత, దైవ శక్తికి దుష్టశక్తుల మధ్య జరిగే యుద్ధాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నట్లు హింట్ ఇచ్చారు.

పంచ భూతాలైన భూమి, అగ్ని, నీరు, గాలి, ఆకాశం తన రూపానికి దాసోహమనే అని చెప్పడాన్ని బట్టి చూస్తుంటే.. ఈసారి దుష్టశక్తి మరింత శక్తివంతంగా తిరిగొచ్చినట్లుగా తెలుస్తోంది. నాగ సాధువుగా ఇంటెన్స్ క్యారక్టర్ లో తమన్నా భాటియా తన స్క్రీన్ ప్రెజెన్స్ తో సర్ప్రైజ్ చేసింది. ఇంతకముందెన్నడూ చూడని పవర్ ఫుల్ పాత్రలో మెస్మరైజ్ చేసింది. యాక్షన్ సీన్స్ లోనూ అదరగొట్టింది. దీని కోసం ఆమె ట్రైనింగ్ తీసుకుంది.వశిష్ట ఎన్ సింహ దుష్ట శక్తి పాత్రను పోషించగా.. హెబ్బా, పటేల్, శ్రీకాంత్ అయ్యంగార్, మురళీ శర్మ పాత్రలను కూడా పరిచయం చేసారు.

సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ 'ఓదెల 2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని మించి ఉండేలా భారీ బడ్జెట్ తో, హై టెక్నికల్ వాల్యూస్ తో ఈ సినిమా తీసినట్లు టీజర్ తోనే క్లారిటీ ఇచ్చారు. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ అద్భుతమైన విజువల్స్, అజనీష్ లోక్‌నాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. కుంభమేళా బ్యాక్ డ్రాప్ కు తగ్గట్టుగా బ్యాగ్రౌండ్ లో వినిపించే మ్యూజిక్ నెక్ట్ లెవల్ లో ఉంది. వీఎఫ్ఎక్స్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు అర్థమవుతోంది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ నిర్మాణ విలువలు కూడా బాగున్నా యి. ఓవరాల్‌గా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన 'ఓదెల 2' టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ మిస్టిక్ థ్రిల్లర్‌ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో గ్రాండ్ గా థియేటర్లలో రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# ఆమని 'నారి'కి దిల్ రాజు సపోర్ట్



మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తుంటుంది. తాజాగా ఆమని, ప్రగతి, మౌనిక రెడ్డి వంటి వారు ప్రధాన పాత్రలను పోషించారు. నారి ది ఉమెన్ ట్రైలర్‌ను తాజాగా దిల్ రాజు రిలీజ్ చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. మార్చి 7న మహిళా దినోత్సవం సందర్భంగా నారిని రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రస్తుతం బాలికలు, అమ్మాయిలు, స్త్రీల మీద జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎన్ని కఠినమైన శిక్షలు చట్టాలు విధిస్తున్నా మార్పులు రావడం లేదు. అలాంటి కీచకులకు సరైన పాఠం చెప్పేలా, ఈ అఘాయిత్యాలు జరగకుండా పరిష్కారం చూపించేలా నారి చిత్రాన్ని తీసినట్టుగా అనిపిస్తోంది. ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన చిత్రం నారి. మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే పాయింట్‌తో సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. శ్రీమతి శశి వంటిపల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. నారి సినిమాను మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలోనే నారి ట్రైలర్‌ను దిల్ రాజు చేతులు మీదుగా రిలీజ్ చేయించారు.

ఆలోచనలు రేకెత్తించేలా, సందేశాన్నిచ్చేలా 'నారి' ట్రైలర్ మహిళల గురించి ఒక మంచి కథతో నారి తెరకెక్కించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోందని దిల్ రాజు అన్నాడు. నారి ట్రైలర్ చాలా బాగుందని మెచ్చుకున్నాడు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరమని దిల్ రాజు అన్నాడు. ఆమని గారు మావిచిగురు, శుభలగ్నంలాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారని అన్నాడు. అలాగే తమ సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం చిత్రాల్లో నటించారని గుర్తు చేసుకున్నాడు. నారి సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు.

నారి సినిమా ట్రైలర్‌ను దిల్ రాజు రిలీజ్ చేయడం ఆనందంగా ఉందని ఆమని అన్నారు. వారి బ్యానర్లో తాను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ లాంటి చిత్రాల్ని చేశానని గుర్తు చేసుకున్నారు. మహిళల గొప్పదనం చెప్పేలా తమ దర్శకుడు సూర్య వంటిపల్లి నారి చిత్రాన్ని రూపొందించారని తెలిపింది. ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్ అని ఆమని చెప్పింది. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిదని చెప్పుకొచ్చింది. ఈ చిత్రం మహిళా దినోత్సవం సందర్భంగా రిలీజ్ కాబోతోందని ఆమని తెలిపింది.

# ఎవడే సుబ్రహ్మణ్యం రీ రిలీజ్..



టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెల్సిందే. మొన్న వాలంటైన్స్ డే సందర్భంగా మూడు సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. మార్చి 7న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమా రీ రిలీజ్ కాబోతున్న విషయం తెల్సిందే. తాజాగా 'ఎవడే సుబ్రమణ్యం' సినిమా రీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. సినిమా విడుదలై 10 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో మార్చ్ 21న 'ఎవడే సుబ్రమణ్యం' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నారు. నాని, విజయ్ దేవరకొండ నటించగా కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు.

తెలుగు సినిమా పరిశ్రమలో గత ఏడాది పదుల కొద్ది సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. కొన్ని సినిమాలు సంచలన వసూళ్లు నమోదు చేసి రికార్డులు సృష్టించిన విషయం తెల్సిందే. అదే ట్రెండ్ ఈ ఏడాది కొనసాగనుంది. ఇప్పటికే వాలంటైన్స్ డే సందర్భంగా ఆరంజ్, సూర్య సన్నాఫ్ కృష్ణన్, కృష్ణ అండ్ హిజ్ లీలా సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. వాటికి యూత్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. డీసెంట్ వసూళ్లు రాబట్టాయి. వచ్చే నెలలో మహేష్ బాబు, వెంకటేష్ కలిసి నటించిన 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నారు. మార్చ్ 7న తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక స్క్రీన్స్‌లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

ఇదే సమయంలో మరో రీ రిలీజ్ ప్రకటన వచ్చింది. నాని హీరోగా విజయ్ దేవరకొండ ముఖ్య పాత్రలో నటించిన 'ఎవడే సుబ్రమణ్యం' సినిమా విడుదల అయ్యి 10 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో మార్చ్ 21న రీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ అధికారి కంగా ప్రకటించింది. గత ఏడాది కల్కి 2898 ఏడీ సినిమా ను రూపొందించి దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లను సొంతం చేసుకున్న దర్శకుడు నాగ్ అశ్విన్ మొదటి సినిమా ఎవడే సుబ్రమణ్యం అనే విషయం తెల్సిందే. కమర్షియల్‌గా ఆ సమ యంలో సినిమా పెద్ద నెంబర్స్ నమోదు చేయకున్నా విమర్శకుల ప్రశంసలు దక్కించు కుంది. ఆ సినిమా కారణంగానే విజయ్ దేవరకొండకి మంచి ఆఫర్లు లభించాయి. నాని, విజయ్ దేవరకొండతో పాటు సినిమాలో మాళవిక నాయర్ నటించి మెప్పించింది. ఈ ముగ్గురి నటనతో ఎవడే సుబ్రమణ్యం సినిమా స్థాయిని ఎక్కడికో తీసుకు వెళ్లారు. ఈ సినిమాలోని కీలక సన్నివేశాలు ఎవరెస్టు పర్వతంపై చిత్రీకరించారు. ఎవరెస్టు శిఖరంపై చిత్రీకరణ జరుపుకున్న తొలి తెలుగు చిత్రంగా ఈ సినిమా చరిత్రకెక్కింది. దూద్ కాశిని సైతం అద్భుతంగా చూపించారు. యూత్ ఆడియన్స్ ఎక్కువగా దూద్ కాశి గురించి మాట్లాడుకునేలా చేశారు. విభిన్నమైన సినిమాగా ఎవడే సుబ్రమణ్యం సినిమా నిలిచింది. నాగ్ అశ్విన్ వంటి దర్శకుడిని ఆ సినిమా ఇచ్చింది. అప్పుడే ఆ సినిమా వచ్చి పదేళ్లు కావస్తుంది. దశాబ్ద కాలం పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో రీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు.

ఆ సినిమా వచ్చినప్పుడు విజయ్ ఎవరో తెలీదు.. అంతగా ఫ్యాన్ బేస్ లేదు. కానీ ఇప్పుడు విజయ్ ఓ బ్రాండ్ అయ్యాడు. నాని కంటే విజయ్ సీన్లకు ఫ్యాన్స్ ఎక్కువ సందడి చేస్తారేమో. దీంతో మళ్లీ నాని, విజయ్ ఫ్యాన్ వార్ స్టార్ట్ అవుద్దేమో అని అంతా అనుకుంటున్నారు.

# టీవీ ప్రీమియర్ డేట్ వచ్చేసింది!



సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్ల లో విడుదలైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. వరల్డ్ వైడ్ గా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఈ సినిమా డిజిటల్ స్క్రీన్ మీదకి ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా, ముందుగా బుల్లి తెర మీదకి తీసుకొస్తున్నారు. తాజాగా టెలివిజన్ ప్రీమియర్ డేట్ ను ప్రకటించారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా డిజిటల్ అండ్ శాటిలైట్ హక్కుల ను జీ గ్రూప్ సొంతం చేసుకుంది. జీ తెలుగు ఛానల్ లో మార్చి 1న సాయంత్రం 6 గంట లకుగా ఈ మూవీని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా టెలికాస్ట్ చేయబోతున్నట్లు అఫీషియల్ గా అనౌన్స్ చేసారు. ఓటీటీల హవా పెరిగిపోయిన తర్వాత, థియేటర్లలో రిలీజైన సినిమాలు వెంటనే డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్‌లోకి వచ్చేస్తున్నాయి. ఈ రోజుల్లో ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ సినిమా అయినా ఐదు నుంచి ఎనిమిది వారాల్లో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. వెంకీమామ సినిమా కూడా ఇలానే ఓటీటీలో వస్తుందని ఫ్యాన్స్ భావించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా టీవీలో ప్రసారం చేస్తున్నారు. ఓటీటీలు వచ్చిన తర్వాత శాటిలైట్ రైట్స్ బాగా పడిపోయాయి. ఏ సినిమాకి కూడా ఆశించిన టీఆర్పీ రేటింగ్ రావడం లేదు. స్టార్ హీరోల చిత్రాలకు సైతం తక్కువ టీఆర్పీ నమోదవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,